DATE: 29-07-2022
RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 104
పేజీలు - 08
వెల: రూ 5/-
prajamantalu.com

శుక్రవారం
29 జూలై, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



సాగర్ ఎడమ కాలువనుంచి నీరు విడుదల
పూజలు చేసి విడుదల చేసిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

5లో



రామప్ప దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి
యునెస్కో నిబంధనల మేరకు సత్వర చర్యలు

5లో



# వ్యాఖ్యల దుమారం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు

- పార్లమెంటులో అధీర్ రంజన్ వ్యాఖ్యల దుమారం
- ఉభయ సభల్లో బిజెపి మహిళా నేతల ఆగ్రహం
- కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని మంత్రుల డిమాండ్
- సభలో దుమారంతో ఉభయసభలు వాయిదా
- పార్లమెంట్ బయట బీజేపీ మహిళా నేతల ఆందోళన
- నేరుగా రాష్ట్రపతినే క్షమాపణలు కోరుతా
- బీజేపీ నేతలకు క్షమాపణలు చెప్పే ప్రసక్తి లేదు: అధీర్ రంజన్

న్యూఢిల్లీ,జూలై28: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్ దద్దరిల్లింది. ఉభయసభల్లో బీజేపీ ఆందోళన చేపట్టింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఉద్దేశించి కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రపతిని కించపరిచేలా వ్యాఖ్యానించిందుకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలంటూ భాజపా ఎంపీలు పార్లమెంటు లోపలా, బయటా ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు మహిళా ఎంపీలు పాల్గొన్నారు. దేశ రాష్ట్రపతిని కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. తక్షణమే ఆ అనుచిత వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పాలని స్మృతి ఇరానీ డిమాండ్ చేశారు. రాష్ట్రపతిని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని, క్షమాపణలు చెప్పాల్సిందేనని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గురువారం లోక్‌సభలో గళం వినిపించారు. రాష్ట్రపతి పదవిలో ఓ తోలుబొమ్మను కూర్చో బెట్టారని, ఆమె రాష్ట్రపతి కాదని, ’

మిగతా 2లో..

# దేశానికే తమిళనాడు చెస్ పవర్‌హౌస్

## ఒలింపియాడ్ టార్చ్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

### అట్టహాసంగా ప్రారంభమైన 44వ చెస్ ఒలింపియాడ్ పోటీలు

న్యూఢిల్లీ,జూలై28: ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా 44వ చెస్ ఒలింపియాడ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రపంచమంతా చుట్టేసిన ఒలింపియాడ్ టార్చ్‌ను ప్రధాని మోదీ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిక్‌కు ఐదుసార్లు ప్రపంచ చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ అందజేశాడు. మొట్టమొదటిసారి చెస్ ఒలింపియాడ్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తుండటం విశేషం. ఆగస్టు 10వ తేదీ వరకు పోటీలు జరుగుతాయి. చెస్ ఒలింపియాడ్‌లో ఆనంద్ పాల్గొనకుండా.. ఆటగాళ్లకు మెంటార్‌గా వ్యవహరించనున్నాడు.

మిగతా 2లో..



# రాజగోపాల్‌రెడ్డికి హైకమాండ్ పిలుపు

- కాంగ్రెస్‌లోనే కొనసాగేలా చూడాలని ఆదేశం
- బీజేపీలో చేరితే మునగడం ఖాయమన్న గుత్తా
- మూడోసారి టీఆర్ఎస్‌దే అధికారమన్న సుఖేందర్‌రెడ్డి



హైదరాబాద్,జూలై28:
ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. ఆయన బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాల్లో కాంగ్రెస్ నేతలున్నారు. అయితే పార్టీ మార్పుపై తన అనుచరులతో కార్యకర్తలతో ఆయన చర్చిస్తున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సస్పెండ్ చేస్తే... బీజేపీలో చేరవచ్చని వ్యూహంలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సస్పెన్షన్‌పై కాంగ్రెస్ హైకమాండ్ ఎటూ తేల్చలేదు. రాజీనామా చేసి పార్టీలోకి రావాలని బీజేపీ నేతలు అంటున్నారు. మరోవైపు రాజగోపాల్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించేందుకు

మిగతా 2లో..

# పీహెచ్‌డీ అడ్మిషన్లపై రగడ

### వీసీతో వాదనకు దిగిన విద్యార్థులు
### వీసీ తీరుపై మండిపడ్డ విద్యార్థి నేతలు

హైదరాబాద్,జూలై28: పాత పద్ధతిలోనే పీహెచ్‌డీ అడ్మిషన్లు కల్పించాలంటూ విద్యార్థి సంఘాలు చేస్తోన్న ఉద్యమంతో ఓయూలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పీహెచ్‌డీ అడ్మిషన్ల గురించి కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాలు

మిగతా 2లో..

### మంత్రివర్గం నుంచి
# పార్థా ఛటర్జీ తొలగింపు

### ఇంటాబయటా విమర్శలు రావడంతో ఆలస్యంగా వేటు
### వేచిచూసే ధోరణితో ఆలస్యం చేసన మమతా బెనర్జీ



కోల్‌కత,జూలై28:
పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ టీచర్ల ఉద్యోగాల కుంభకోణంలో అరెస్టైన పార్థాచటర్జీని గురువారం ఎట్టకేలకు మంత్రి పదవి నుండి

మిగతా 2లో..



# శాంతించిన మూసీ నది

- జంటజలాశయాలకు తగ్గినవరద
- ఊపిరి పీల్చుకున్న మూసీ పరివాహక ప్రజలు
- ఉస్మాన్‌సాగర్‌లోకి రికార్డు స్థాయిలో వరద
- 1787 అడుగులకు చేరిక
- కాళేశ్వర వద్ద పెరుగుతోన్న గోదావరి ప్రవాహం
- హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం
- పలు ప్రాంతాల్లో జోరువానతో తడిసి ముద్దయిన నగరం
- వర్షాలతో అప్రమత్తం అయిన మున్సిపల్ సిబ్బంది
- రాగల మూడ్రోజుల్లోనూ వర్షాలు

హైదరాబాద్,జూలై28:
హైదరాబాద్‌లో జంట జలాశయాలకు వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో పాటు, మూసీ ఉధృతి కూడా తగ్గింది. ఒక్కరోజంతా హైరాన పెట్టిన మూసీ తగ్గుముకం పట్టడంతో పరివాహక ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఉస్మాన్ సాగర్‌లోకి 3వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, హిమాయత్ సాగర్ కు 400 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఉస్మాన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1790 అడుగులు కాగా..... 1787 అడుగులకు చేరింది. దీంతో అధికారులు పది గేట్ల ద్వారా మూసీలోకి 6వేల 90 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మరోవైపు హిమాయత్ సాగర్ కి ఇన్ ఫ్లో భారీగా తగ్గుతున్నట్టు అధికారులు ప్రకటించారు. హిమాయత్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1763 అడుగులు కాగా... ఇప్పటికే 1760 అడుగులకు చేరింది. దీంతో హిమాయత్ సాగర్ ఒకగేట్ ద్వారా మూసీలోకి 330 క్యూసెక్కుల నీటిని

మిగతా 5లో..

### ఆర్‌బీఐ తాజా గణాంకాలను
# చదువుకో

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వ అప్పుల విషయంలో బండివి వాస్తవాలు
- అప్పులు ఉన్న టాప్ 10 రాష్ట్రాలలో ఐదు బీజేపీ పాలిత రాష్ట్రాలే
- వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి
- బండి సంజయ్ వ్యాఖ్యలపై వినోద్ కుమార్ ఆగ్రహం



హైదరాబాద్ జూలై28 (ప్రజా మంటలు) :
ఇదిగో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రాష్ట్రాల వారీ అప్పుల జాబితా చూసి, నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని, తప్పుడు కూతలు కూయొద్దని, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ బండి సంజయ్ కి హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, లోక్ సభ సభ్యుడు అన్న బాధ్యతను బండి సంజయ్ మరువకూడదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్

మిగతా 2లో..

## ప్రజానాడి





### చీకోటి ప్రవీణ్‌కు రాజకీయనేతలతో
# సంబంధాలు

- ఇడి విచారణలో అన్నినిజాలు చెప్పానన్న చీకోటి
- నేపాల్‌లో క్యాసినో చట్టబద్ధ గేమ్ అని వ్యాఖ్య
- క్యాసినో వ్యవహారంలో ముగిసిన ఇడి విచారణ
- విచారణకు రావాలంటూ చీకోటి, మాధవరెడ్డిలకు నోటీసులు

హైదరాబాద్,జూలై28: క్యాసినో వ్యవహారంలో ఈడీ అధికారులు గురువారం చికోటి ప్రవీణ్ ను విచారించారు. రాజకీయ నేతలతో సంబంధాలు ఉన్నాయని గుర్తించారు. వీరికి సంబంధించి ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో బయటకు వచ్చిన ఆయనను మీడియా ప్రశ్నించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాసినో నేపాల్ లో చట్టబద్దంగా

మిగతా 2లో..



### నావికాదళాల చేతికి
# ‘విక్రాంత్

న్యూఢిల్లీ,జూలై28:
దేశీయంగా తయారు చేసిన విమాన వాహక నౌక ‘విక్రాంత్ ‘ను గురువారం భారత నౌకాదళాని కి అప్పగించారు. నౌకాదళం, ప్రభుత్వ రంగ షిప్‌యార్డ్ ‘కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ప్రతినిధుల మధ్య ఈ మేరకు సంతకాలు జరిగాయి. సీఎస్ఎల్ నిర్మించిన ఈ ప్రతిష్ఠాత్మక నౌక డెలివరీ తీసుకోవడాన్ని నౌకాదళం.. చారిత్రక ఘటనగా అభివర్ణించింది.

మిగతా 2లో..

# వ్యాఖ్యల దుమారం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రపత్ని' అంటూ కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ అభ్యంతరకర వ్యాఖ్యలే చేశారు. ఈ కామెంట్లపై అధికార బీజేపీ భగ్గుమంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ అవమానించింది. కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాల్సిందే అని స్మృతి ఇరానీ మండిపడ్డారు. తన వ్యాఖ్యలు తప్పే అని అధీర్ రంజన్ ఒప్పుకున్నా.. వ్యవహారం భారత రాష్ట్రపతి ముర్ముపై ఎంపీ అధీర్ రంజన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. రాష్ట్రపతి ముర్మును కాంగ్రెస్ లోక్ సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి రాష్ట్రపత్ని అన్నందుకు గానూ దేశంలోని పలు చోట్ల ఇప్పటికే నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా బీజేపీ ఎంపీలతో కూడా ఆందోళనకు




చల్లారలేదు. 'తన వ్యాఖ్యలు తప్పేనని, ఉరి తీస్తే ఉరి తీయండంటూ' ఆవేశంగా మాట్లాడారు.. ఇప్పటికే అధీర్ రంజన్ క్షమాపణలు చెప్పారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వివరణ ఇచ్చినా.. అధికార పక్షం శాంతించలేదు. దేశ అత్యున్నత పదవిలో ఉన్న ఓ వ్యక్తిని అవమానించేందుకు సోనియా గాంధీ తన సభ్యులకు అనుమతి ఇచ్చినట్లు అయ్యిందని స్మృతి ఇరానీ మండిపడ్డారు. ఈ క్రమంలో ఒకానొక టైంలో బీజేపీ సభ్యులంతా లేచి.. స్మృతి ఇరానీకి మద్ధతుగా గళం వినిపించారు. ఈ గందరగోళం నడుమే లోక్‌సభ 12 గం. దాకా వాయిదా పడింది. పార్లమెంట్ ఆవరణలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన తోటి ఎంపీలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. అధీర్ రంజన్‌వి సెక్సీయెస్ట్ కామెంట్లు అని, ఇది గిరిజన బిడ్డకు జరిగిన అవమానం అంటూ ఆమె పేర్కొన్నారు. అయితే ఇప్పటికే అధీర్.. క్షమాపణలు చెప్పారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలిపారు. గురువారం.. అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల పోటాపోటీ నినాదాలతో ఉభయసభలు హోరెత్తాయి. దీంతో వాయిదా పడ్డాయి. మన దేశ తొలి గిరిజన రాష్ట్రపతిని కించపరిచినందుకుగాను పార్లమెంటులో, వీధుల్లో కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ డిమాండ్ చేశారు. ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఇది అత్యున్నత రాజ్యాంగ పదవి గౌరవాన్ని కించపరిచేలా ఉందని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ సభ్యులు రాజ్యాంగ పదవుల్లో ఉన్న మహిళలను కించపరుస్తూనే ఉన్నారని స్మృతి ఇరానీ అన్నారు. కాంగ్రెస్ గిరిజన వ్యతిరేకి, దళిత,మహిళా వ్యతిరేకి అని దేశానికి తెలుసునని ఆరోపణలు చేశారు. ద్రౌపదిముర్ము రాష్ట్రపతి పదవికి నామినేట్ అయినప్పటి నుండి ఆమెను కాంగ్రెస్ దురుద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని ఏదో ఒక విమర్శ చేస్తూనే ఉందన్నారు. దీంతో లోక్‌సభలో స్మృతి మాట్లాడుతూ దేశంలో గిరిజనులకు,దళితులకు కాంగ్రెస్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొత్తగా నియమితులైన దిగారు. పార్లమెంటు ఎదుట అధీర్ రంజన్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ క్షమాపణ చెప్పాల్సిందే అంటూ నేతలు డిమాండ్ చేశారు. రాజ్యసభలో నిర్మలా సీతారామన్ ఘాటుగా స్పందించారు. దీనిపై వెంటనే క్షమాపణలు చెప్పాల న్నారు. కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళనలు సృష్టిస్తున్నాయి. అందుకు గానూ కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలన్న బీజేపీ డిమాండ్ నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్పందించారు. ఈ విషయంపై ఇప్పటికే ఎంపీ అధీర్ రంజన్ క్షమాపణలు చెప్పారని తెలిపారు. తాను రాష్ట్రపతిని కలిసి క్షమాపణలు చెబుతానని.. ఇతరులకు చెప్పనని బీజేపీ నేతలను ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి వ్యాఖ్యానించారు. రాష్ట్రపతిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఆందోళన చేపట్టాయి. దీంతో సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. ఈ విషయంపై పార్లమెంట్ బయట అధీర్ రంజన్ మీడియాతో మాట్లాడారు. తనకు సమయం ఇవ్వాలని రాష్ట్రపతిని కోరాయని, సమయమిస్తే.. వెంటనే కలిసి క్షమాపణలు చెబుతానని స్పష్టం చేశారు.

తన నోటి నుంచి పొరపాటున వ్యాఖ్యలు దొర్లాయని.. ఇందుకు ఉరి కంబం ఎక్కడానికైనా సిద్ధమన్నారు. నేను సమాధానం ఇచ్చేందుకు సమయం ఇవ్వాలని స్పీకర్ ను లేఖ ద్వారా కోరాను. కానీ నా సమాధానం వినకుండానే బీజేపీ ఎంపీలు ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. అగ్నిపథ్, జీడీపీ తదితర విషయాలను పక్కదారి పట్టించేందుకు బీజేపీ నేతలు నాటకం ఆడుతున్నారని విమర్శించారు. గతంలో జరిగిన ఘటనలు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. శశి థరూర్ భార్య, రేణుకా చౌదరి విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేశారో అందరికీ తెలిసిందేన్నారు. మోదీ హాయాంలో.. గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. సోనియా గాంధీ నేతృత్వంలో జల్, జంగల్, జమీన్ పై పెద్ద ఎత్తున పోరాటం చేశామని గుర్తు చేశారు.

## ఆర్‌బీఐ తాజా గణాంకాలను చదువుకో

మొదటిపేజీ తరువాయి..

బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నాశనం చేశారని, పుట్టబోయే బిడ్డ మీద కూడా లక్షన్నర రూపాయల అప్పు చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించడాన్ని వినోద్ కుమార్ తప్పు పట్టారు. బాధ్యత గల ఎం.పీ.గా ఉండి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఎలా..? అని వినోద్ కుమార్ నిలదీశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసి ప్రాజెక్టులను కడుతోందని, అప్పులతో క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ పై వెచిస్తున్నదని,, నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపడుతోందనీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు చేపడుతోందనీ, అప్పులు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ కోసం వాడటం లేదని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఎక్కువ అప్పులు ఉన్న టాప్ 10 రాష్ట్రాలలో ఐదు బీజేపీ పాలిత రాష్ట్రాలు ఉన్నాయని, ఈ వాస్తవాలను బండి సంజయ్ గ్రహించాలని, తెలంగాణ రాష్ట్రం మాత్రం అతి తక్కువ అప్పులు చేసిన విషయాన్ని కూడా బండి సంజయ్ గమనించాలని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## మాధవరెడ్డి కారుకు మల్లారెడ్డి స్టిక్కర్

### దాంతో సంబంధం లేదన్న మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్,జూలై28: క్యాసినో వ్యవహారంలో ఈడీ నిర్వహించిన సోదాల్లో మాధవరెడ్డి కారుకు మంత్రి స్టిక్కర్ కనిపించింది. గురువారం తెల్లవారు జాము వరకు ఇడి దాడులు కొనసాగాయి. ఈ క్రమంలో స్టిక్కర్ లభించడంపై మంత్రి మల్లారెడ్డి స్పందించారు. మాధవరెడ్డితో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. బోడుప్పల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మాధవ రెడ్డి కారుకు ఉన్న స్టిక్కర్ తనదేనన్న మల్లారెడ్డి.. అది 2022 మార్చి నాటిదని చెప్పారు. మూడు నెలల క్రితమే దాన్ని తీసి బయటపడేశామని, దాన్ని ఎవరో పెట్టుకుంటే తనకేం సంబంధమని అన్నారు. ఇదిలా ఉంటే క్యాసినో కేసులో దర్యాప్తులో భాగంగా చికోటి ప్రవీణ్, మాధవరెడ్డి నివాసాల్లో ఈడీ సోదాలు చేసింది. దర్యాప్తులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు వారిద్దరితో టచ్ లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా ఈడీ అధికారులు మాధవరెడ్డి వాడుతున్న కారుకు ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్నట్లు గుర్తించారు. అది మంత్రి మల్లారెడ్డికి సంబంధించినదిగా గుర్తించారు. దీంతో మాధవరెడ్డికి మంత్రి మల్లారెడ్డితో సంబంధం ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు.

## పార్లమెంట్ ప్రవాస్ యోజనపై బీజేపీ దృష్టి

### క్షేత్రస్థాయిలో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన

### రెండ్రోజుల పాటు పాతబస్తీలో పర్యటించనున్న సింధియా

హైదరాబాద్,జూలై28: పార్లమెంట్ ప్రవాస్ యోజన' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. హైదరాబాద్‌కు రానున్న సింధియా శుక్రవారం నుంచి పాతబస్తీలో రెండు రోజుల పాటు ర్యటన కొనసాగనుంది. కార్యకర్తలు, పార్టీ నేతలు, అనుబంధ విభాగాలతో ఆయన భేటీ కానున్నారు. హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో బీజేపీ బలోపేతంపై చర్చించనున్నారు. మలక్ పేట, చాంద్రాయణగుట్ట, గోషా మహల్, చార్మినార్, కార్వాన్ అసెంబ్లీ పరిధిలో సింధియా పర్యటన కొనసాగనుంది. సమావేశాలు, పర్యటనల అనంతరం ఫలక్ నుమా ప్యాలెస్ లో సింధియా బస చేయనున్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు భాగ్యలక్ష్మి అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికారాన్ని నిలుపుకొనే దిశగా కేంద్రం పావులు కదుపుతోంది. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎనిమిదేళ్ల కాలంలో ఎన్డీయే ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని నిర్ణయించింది. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో ఆ పథకాలను ఆయా రాష్ట్రాలు క్రెడిట్ చేసుకుంటున్నాయనే ఉద్దేశం కేంద్ర సర్కారులో నెలకొంది. ఇలాంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, ఆయా రాష్ట్రాల తప్పుడు విధానాలను తిప్పికొట్టేందుకు అన్ని పార్లమెంట్ నియోజక వర్గాలకు కేంద్ర మంత్రులను పంపేందుకు అమలుచేస్తున్న కార్యక్రమమే 'పార్లమెంట్ ప్రవాస్ యోజన'. దీని ద్వారా తెలంగాణలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ లెవల్ లో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ జాతీయ నాయకత్వం నిర్ణయించింది. 'పార్లమెంట్ ప్రవాస్ యోజన' కింద కేంద్ర మంత్రులను ఒక్కో నియోజకవర్గానికి ఒక 'ప్రవాస్ మంత్రి'గా కేటాయించింది. తెలంగాణలోని 17 పార్లమెంటరీ నియోజక వర్గాలను నాలుగు క్లస్టర్లుగా విభజించారు.

## దేశానికే తమిళనాడు చెస్ పవర్‌హౌస్

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "చదరంగం మాతృభూమిపై ప్రతిష్ఠాత్మక ఈవెంట్ జరగడం ఆనందంగా ఉంది. సొంత ప్రాంతంలో తొలిసారి చెస్ ఒలింపియాడ్ జరుగుతోంది. గత మూడు దశాబ్దాల కాలంలో ఆసియాకు రావడం ఇదే మొదటిసారి. క్రీడలు ఎప్పుడూ అద్భుతమైనవే.



తమిళనాడులోని ఆలయాలను పరిశీలిస్తే.. దేవుడు కూడా చెస్ ఆడిన ఆనవాళ్లు కనిపిస్తాయి. అందుకే ఈ రాష్ట్రానికి చెస్‌తో ఎంతో చరిత్రాత్మక అనుబంధం ఉంది. భారత్‌కే తమిళనాడు చెస్ పవర్‌హౌస్ అయింది. తమిళనాడు ఎంతో మంది గ్రాండ్‌మాస్టర్లను తయారు చేసింది" అని ప్రధాని మోదీ వివరించారు. కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, సూపర్ స్టార్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యానే తొలుత ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే అక్కడి పరిస్థితుల నేపథ్యంలో టోర్నమెంట్ భారత్‌కు తరలివచ్చిన విషయం తెలిసిందే.

## నావికాదళాల చేతికి 'విక్రాంత్'

మొదటిపేజీ తరువాయి..

భారత నౌకాదళానికి చెందిన ఇన్‌హౌస్ డైరెక్టరేట్ ఆఫ్ నావల్ డిజైన్ దీని ఆకృతిని రూపొందించింది. 1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన దేశ మొదటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ 'ఐఎన్ఎస్ విక్రాంత్ ' పేరే దీనికి పెట్టారు. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ విక్రాంత్ మళ్లీ జీవం పోసుకోవడం.. తీరప్రాంత భద్రతను సుస్థిరం చేయడంలో దేశ చొరవకు నిదర్శనం' అని నౌకాదళం తన ప్రకటనలో పేర్కొంది.262 మీటర్ల పొడవు గల ఈ క్యారియర్ ఇదివరకటి విక్రాంత్‌తో పోల్చితే చాలా పెద్దది. అధునాతనమైనది కూడా. దాదాపు రూ.20 వేల కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ఈ ఓడ.. నాలుగు గ్యాస్ టర్బైన్‌లు, 88 మెగావాట్ల శక్తితో పనిచేస్తుంది. గరిష్ఠ వేగం 28 నాట్స్(గంటకు 51.8 కిలోమీటర్లు). నౌక నిర్మాణం, సాంకేతికతలో 76 శాతం.. స్వదేశీ పరిజ్ఞానంతో కూడినదే కావడం విశేషం. 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాలకు ఇది ఉదాహరణగా నిలుస్తోందని అధికారులు తెలిపారు. ఆగస్టు 2021, జులై 2022ల మధ్య ఈ విమాన వాహక నౌకకు విస్తృతమైన ట్రయల్స్ నిర్వహించగా.. సంతృప్తికర ఫలితాలు వచ్చాయి. దీన్ని త్వరలో నౌకాదళంలోకి ప్రవేశపెట్టనున్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఇది భారత్ స్థానాన్ని బలోపేతం చేయనుంది.

## మంత్రివర్గం నుంచి పార్థా ఛటర్జీ తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ' పరిశ్రమలు, వాణిజ్యం, ఎంటర్ ప్రైజెస్, సమాచార సాంకేతిక,



ఎలక్ట్రానిక్స్, పార్లమెంటరీ వ్యవహారాలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, ఇండిస్ట్రియల్ రీ కన్‌స్ట్రక్షన్ శాఖలకు మంత్రిగా వ్యవహరించిన పార్థాచటర్జీని.. ఆ పదవుల నుండి తొలగిస్తున్నాం' అని అధికారిక ఉత్తర్వు పేర్కొంది. ఆయన శాఖలను తాను చూసుకుంటానని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓ సమావేశంలో వెల్లడించారు. స్కూల్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సి) రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భారీగా అవకతవకలకు పాల్పడిన పార్థా చటర్జీ, ఆయనకు సన్నిహితురాలు, నటి అర్పితా ముఖర్జీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి విదితమే. టీచర్ల నియామకానికి సంబంధించిన కేసులో ఛటర్జీ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే పార్టీలోనూ వ్యతిరేకత రావడంతో ఆలస్యంగా ఆయనపై చర్య తీసుకున్నారు.

మంత్రి సహాయకురాలు అర్పితా ముఖర్జీ ఫ్లాట్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ దాడుల్లో కోట్ల రూపాయల అక్రమ నగదు బయటపడుతుండటంతో ముఖ్యమంత్రి మమత ఎట్టకేలకూ స్పందించారు. మంత్రి పదవి నుంచి పార్థా ఛటర్జీని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి క్యాబినెట్ సమావేశంలో చర్చించాక మంత్రిని తొలగించాలని నిర్ణయించినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే కేబినెట్ సమావేశంలో పార్థా చటర్జీపై చర్చించకుండానే వేటేసినట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. మంత్రి పదవినుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు స్వయంగా మమత వెల్లడించారు. తాజా పరిణామాల వెనుక చాలా జరిగిందని అయితే అవన్నీ తాను వెల్లడించాలనుకోవట్లేదని మమత చెప్పారు.

## రాజగోపాల్‌రెడ్డికి హైకమాండ్ పిలుపు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ అధిష్ఠానం రంగం సిద్ధచేస్తోందని ప్రచారం జరిగింది. ఇంతలోనే హైకమాండ్ నుంచి ఆయనకు పిలుపురావడం వెనుక ఉన్న అర్థం ఏమిటో అంతుచిక్కడం లేదు. ఢిల్లీలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్‌తో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సమావేశమై రాజగోపాల్ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. సాధ్యమైనంత మేరకు ఆయనను పార్టీలోనే కొనసాగించేందుకు ఒప్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో మునుగోడులో పార్టీ శ్రేణులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. స్థానికంగా ఉన్న నాయకత్వాన్ని కాదని కోమటిరెడ్డికి టికెట్ ఇచ్చి గెలిపించుకుంటే, సొంత అవసరాల కోసం పార్టీ ఫిరాయించేందుకు సిద్ధమైన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు మునుగోడులో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలావుంటే మునుగోడులో ఉప ఎన్నిక రాకపోవచ్చని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తనను ఎక్కువగా ఊహించుకుంటున్నారని ఎద్దేవాచేశారు. రాజీనామా చేస్తే రాజగోపాల్‌రెడ్డి మునగడం ఖాయమని జోస్యం చెప్పారు. ఉపఎన్నికలతో సంబంధం లేకుండా మునుగోడుని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. మంత్రి పదవి టైం వచ్చినప్పుడు వస్తుందని గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి బీజేపీ బిజెపిలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్వయంగా ధ్రువీకరించారు. రాజగోపాల్‌రెడ్డితోపాటు మరికొందరు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో కాషాయ కండువా వేసుకుంటారని వెల్లడించారు. దివంగత నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి హయాం నుంచి మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదులు ఉన్నాయి. ఆపరేషన్ ఆకర్ష్ పేరిట టీఆర్ఎస్ ప్రలోభాలకు గురి చేసినా కాంగ్రెస్ కేడర్ చెక్కు చెదరలేదు. సుదీర్ఘకాలం పాటు మునుగోడు నుంచి ప్రాతినిథ్యం వహించిన పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి మరణించాక, రాజకీయ వారసురాలిగా ఆయన కూతురు శ్రవంతి పార్టీలో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు. అయితే 2018 ఎన్నికల్లో అనూహ్యంగా రాజగోపాల్‌రెడ్డికి టికెట్ దక్కింది. తాజాగా రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో చేరనున్న నేపథ్యంలో ఢిల్లీ పెద్దలు అలర్ట్ అయ్యారు.

## పీహెచ్‌డీ అడ్మిషన్లపై రగడ

మొదటిపేజీ తరువాయి..

ఉద్యమాలు చేస్తున్నా... ఓయూ పాలకవర్గం పట్టించుకోవడం లేదంటూ గురువారం పెద్ద ఎత్తున విద్యార్థులు వీసీ చాంబర్ కి వెళ్లారు. అనంతరం తమ డిమాండ్స్ గురించి వీసీ రవీందర్ కు వివరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే వీసీ, విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో వీసీ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే వీసీ ప్రవర్తన పట్ల విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... కులం పేరుతో దూషిస్తూ వీసీ తమను అవమానించారని తెలిపారు. వీసీపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్స్ కు సరియైన సమాధానం ఇవ్వలేక వీసీ పారిపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా సమర్థుడైన వ్యక్తిని వీసీగా నియమించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరారు. కాగా.. ఆందోళనకు దిగిన విద్యార్థులను అరెస్ట్ చేసిన పోలీసులు... అంబర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## చీకోటి ప్రవీణ్‌కు రాజకీయనేతలతో సంబంధాలు

మొదటిపేజీ తరువాయి..

జరుగుతోందని, తాను న్యాయబద్ధంగానే వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. క్యాసినో వ్యవహారంలోనే ఈడీ దాడులు చేసిందని, ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానన్నారు. తిరిగి సోమవారం విచారణకు రమ్మన్నారని, ఆ రోజు విచారణకు హాజరై అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తానని చెప్పారు. కాగా చికోటి ప్రవీణ్‌కు పలువురు రాజకీయ నేతలతో లింకులున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ప్రవీణ్ వ్యవహారంలో అన్ని లింకులు బయటపడుతున్నాయి. ఏపీ, తెలంగాణ కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీబీ ఛైర్మన్లు ఉన్నారు. నేపాల్‌కు వెళ్లిన కస్టమర్లలో 16 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు ప్రవీణ్ ల్యాప్‌ట్యాప్‌లో వీఐపీల భాగోతాలు బయటపడ్డాయి. అలాగే చెన్నైకి చెందిన బంగారం వ్యాపారికి హవాలా ఏజెంట్‌గా చికోటి వ్యవహరిస్తున్నారు. ఒక్కో దేశానికి ఒక్కో రేటు వసూలు చేస్తున్నారు. ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్‌లో అడ్డాలున్నాయి. కోల్‌కతా మీదుగా నేపాల్‌కు కస్టమర్లను పంపిస్తున్నారు. ఒక్కో విమానానికి రూ. 50 లక్షలు, ఒక్కో హోటల్‌కు 40 లక్షలు చెల్లిస్తున్నారు. ఒక్కో కస్టమర్ల నుంచి రూ.5 లక్షల చొప్పున వసూలు చేస్తున్నారు. చికోటి ప్రవీణ్‌కు సుమారు 200 మంది రెగ్యులర్ కస్టమర్లు ఉన్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. క్యాసినో వ్యవహారంలో కీలక సూత్రధారి చికోటి ప్రవీణ్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ సోదాలు ముగిశాయి. విచారణకు



రావాల్సిందిగా ఈడీ అధికారులు వారికి నోటీసులు ఇచ్చారు. ప్రముఖులు, సెలబ్రిటీలతో ప్రవీణ్‌కు సంబంధాలున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. 10 మంది సినీ తారలను నేపాల్‌కు రప్పించినట్లు.. అంతకుముందు వారితో చికోటి ప్రవీణ్ ప్రమోషన్ వీడియోలు చేయించినట్లు తెలుస్తోంది.నేపాల్ క్యాసినోకు 10 మంది టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరైనట్లు ఈడీ గుర్తించింది. క్యాసినోకు రావాలంటూ పలువురు హీరోయిన్లు చేసిన ప్రమోషన్ వీడియోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారాయి. ప్రమోషన్లకు సంబంధించి క్యాసినో నిర్వాహకుల నుంచి సినీ తారలకు అందిన చెల్లింపులు.. ఇతర ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆరా తీస్తున్నట్లు సమాచారం.మరోవైపు ఐఎస్ సదన్‌లోని ప్రవీణ్ ఇల్లు, కడ్తాల్‌లోని ఫాంహౌస్‌లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రవీణ్ ల్యాప్‌టాప్, మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఆయన పుట్టినరోజు వేడుకలకు పలువురు రాజకీయ నేతలు, సినీ తారలు హాజరైనట్లు గుర్తించారు. సోషల్ మీడియా ద్వారా క్యాసినో వీడియోలను ప్రవీణ్ ప్రచారం చేసినట్లు తేల్చారు. జనవరిలో గుడివాడ గ్యాంబ్లింగ్‌లోనూ ఆయన హస్తం ఉన్నట్లు గుర్తించారు. నేపాల్, ఇండోనేసియా, థాయ్‌లాండ్ క్యాసినోలకు పలువురిని తీసుకెళ్లినట్లు ఈడీ అధికారుల విచారణలో తేలింది. ఈ క్రమంలో... ఎవరు తప్పు చేసినా టీఎంసీ విడిచిపెట్టదని ఆ పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వ్యాఖ్యానించారు. అభిషేక్ బెనర్జీ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి నుంచి అతడిని తొలగించడం జరిగిందని.. ఈ అంశంపై విచారణ సాగుతోందన్నారు. టీఎంసీ ప్రధాన కార్యదర్శి, జాతీయ ఉపాధ్యక్షులు, మరో మూడు పదవుల నుంచి పార్థను తొలగించడం జరిగిందన్నారు. నిర్దోషి అని తేలితే తిరిగి రావొచ్చన్నారు.



జగిత్యాల పట్టణం లోని ఆనంద నిలయంలో గురువారం ప్రభుత్వం ద్వారా వచ్చిన విద్యార్థులకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్. కౌన్సిలర్స్ చుక్క నవీన్,సిరికొండ పద్మ. హెచ్చడబ్ల్యూ సభన .విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలోని కేసులను సమీక్షించిన డిజిపి ఎం. మహేందర్ రెడ్డి

**జగిత్యాల జూలై28 (ప్రజా మంటలు)** :జిల్లా ఎస్పీలతో,కమిషనర్ లతో రాష్ట్ర డిజిపి ఎం. మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నేర



సమీక్షా సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ, పెండింగ్ కేసులు, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ ,గ్రెవ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పొక్సో మరియు మహిళలకు సంబంధించిన కేసుల్లో శిక్షల శాతం పెంచాలని, ఎస్సీ,ఎస్టీ,పొక్సో మరియు క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ కేసుల్లో సంబంధింత బాధితులకు పరిహారం చెల్లించే విధంగా సంబంధిత అధికారులతో సమన్వయ పరుచుకోవాలి అని అన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ పకడ్బందీగా అమలు చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్న యూనిట్ అధికారులను మరియు వర్టికల్స్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ సింధు శర్మ, డీఎస్పీ లు ప్రకాష్, రవీంద్ర రెడ్డి , రవీంద్ర కుమార్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ కిషోర్ పాల్గొన్నారు.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈ గా నూతనంగా నియామకం అయిన కనక రత్నం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. పాల్గొన్న ఈఈ రహమాన్, డిఈ మిలింద్, డిఈ చక్రు నాయక్, ఏఈ సారంగాపూర్ భూపతి నాయక్, ఏఈ జగిత్యాల రాజ మల్లయ్య తదితరులు

## 3 లక్షల ఎల్వోసి ను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల అంతర్ గ్రామానికి చెందిన అల్లెపు నరేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతూ శస్త్ర చికిత్స నిమిత్తం



ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ.... స్థానిక నాయకులతో కలిసి విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 3 లక్షల రూపాయల విలువగల ఎల్వోసి నరేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతారం గ్రామానికి చెందిన ఆల్లేపు అనిల్ కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల విలువగల చెక్కును ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేసారు.

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** మేము సైతం ఫౌండేషన్, జనగామ ఆధ్వర్యంలో మాయా డెకోలం షాప్ యజమాని రాధాకిషన్, దినేష్ కుమార్, అమిత్



కుమార్ లు మానవతా దృక్పథంతో అన్నదానం చేశారు. మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్ పర్యవేక్షణలో జనగామ జిల్లా గ్రీన్ మార్కెట్ వద్ద నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు గన్ను కార్తీక్, ఎం.డి. అబ్బాస్, అసర్ల సుభాష్, గుంటి సాయి, రుద్ర, అనూష, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాల్సిందే

**చిగురుమామిడి జూలై 28 ( ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు పథకాన్ని ప్రతి దళిత కుటుంబానికి మంజూరు చేయాలని సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేయడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా దళితుల ఆర్థిక పరిపుష్టికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం మండలంలో ఉన్న దళితులందరికి వర్తింప చేయాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, ఇప్పటికే మండలంలో అధికార పార్టీ కార్యకర్తలకే ఇస్తారని, ఎమ్మెల్యే ఎవరి పేరు ఫైనల్ చేస్తే వారికే వస్తుందనే దుష్ప్రచారం ఉందని దాన్ని నిలువరించాలని అన్నారు. దళిత బంధు పథకం ఉద్దేశ్యం మంచిదైనప్పటికి మధ్య దళారుల ప్రమేయం లేకుండా, అధికార పార్టీ వారికే కాకుండా అందరికి ఇవ్వాలని, హుజురాబాద్ నియోజకవర్గం లో ఏవిధంగా మంజూరు చేశారో హుస్నాబాద్ నియోజకవర్గంలో కూడా అలాగే మంజూరు చేయాలని అందుకు ఎమ్మెల్యే సతీష్ బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీర్ ను ఒప్పించాలని, నియోజకవర్గంలో ఉన్న దళితులంతా చాలా పేద వారని వారందరిని ఆదుకోవాల్సిన భాద్యత ఎమ్మెల్యే పై ఉందని, అందరికీ దళిత బందు ఇవ్వని పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున దళితులందరూ ఆందోళన నిర్వహించక తప్పదని స్వామి, లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి, తెలంగాణ రాష్ట్ర





రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిని పటేల్, సింగిల్ విండో డైరెక్టర్స్ చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ, బూడిద సదాశివ, కొంకటి ప్రశాంత్ అనువోజు జనార్ధన్, తాళ్ల పెల్లి చంద్రయ్య ఎండి ఉస్మాన్ పాష, బొట్ల పోచయ్య, తిరుపతి, కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## త్రికూటేశ్వర ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్

**భీమదేవరపల్లి జూలై 28 (ప్రజామంటలు):** ఆలయాలలో ధూప దీప నివేదన సెలెక్ట్ కమిటీ సభ్యులు దరఖాస్తు చేసుకున్న ఆలయాలను డీడీఎన్ కమిటీ సభ్యులు సందర్శించారు. ఇందులో భాగంగా నూతన దూప దీప నివేదన అప్లికేషన్ ఫామ్ పరిశీలనకు ముత్తారంలోని త్రికూటేశ్వర ఆలయాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ రామల సునీత ఆలయాన్ని సందర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రత్యేక స్కీము ద్వారా కొత్త అప్లికేషన్ల పరిశీలనలో భాగంగా ముత్తారం త్రికూటేశ్వర ఆలయాన్ని పరిశీలించినట్లు కమిషనర్ తెలిపారు.



**కొత్తకొండ లో.....**

దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామాల సునీత కొత్తకొండ గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయం ధూప దీప నివేదన నూతన అప్లికేషన్ వెరిఫికేషన్ గూర్చి ఆలయాన్ని సందర్శించారు. దూప దీప నివేదన కమిటీ సభ్యులు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ ఆలయ అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, పిండిపోలు దక్షిణామూర్తి (కొడకండ్ల శివాలయం), పాతర్లపాడు శ్రీనివాస్ (అయినవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం అర్చకులు వున్నారు.



## హెచ్.బి. టెస్ట్ రద్దు చేయాలని ఆశా కార్యకర్తల ధర్నా

**చిగురుమామిడి జూలై 28 (ప్రజామంటలు):** ఆశా కార్యకర్తలకు హెచ్.బి. టెస్ట్ రద్దు చేయాలని, టిబి టెస్టింగ్ పాత పద్ధతి ద్వారా చేయాలని, మలేరియా స్లైడ్ టేస్ట్ ఆ విభాగం వారికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ చిగురు మామిడి మండల పిహెచ్సి ముందు ధర్నా కార్యక్రమం జరిగింది. ధర్నా అనంతరం మెడికల్ ఆఫీసర్ డా. నాగ శేఖర్ కు వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది. ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్ల శ్రీలత మాట్లాడుతూ....ఆశా కార్యకర్తలు అనేక రకాల పనులు చేస్తున్నారు. ఇప్పటికే పారితోషికం లేని పనులు అనేకం చేస్తున్నారు. తాజాగా హెచ్బి టెస్ట్ లను చేయాలని టార్గెట్ పెట్టీ దినదినము రిపోర్ట్ చేయాలని కోరుతున్నారు. ఈ హెచ్.బి. టెస్ట్ చేసే విధానం చాలా ప్రమాదకరం గా ఉంది. ప్రజల నుండి రక్తం తీసే ప్రయత్నం లో డైరెక్ట్ గా రక్తము నోట్లోకి పోతుంది. వారికి ఏ రోగాలు ఉన్న ఆశా కార్యకర్తలకు అంటుతాయి. డిపార్ట్మెంట్ ఇచ్చిన శాలి మీటర్ అనెక మంది కి చెయ్యటం రావటం లేదు. ట్రైనింగ్ కూడా సరిగా ఇవ్వలేదు.అయిన ఈ విధానం ఆరోగ్య కరం కాదు. దీన్ని వెంటనే రద్దు చేయాలి. టిబి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే స్పూటం టేస్ట్ గతం లో జరిగిన విధంగా జరుగటం లేదు. ఇప్పుడు బెనిఫిషర్లు నుండి డైరెక్టుగా డబ్బా పట్టి కల్లే తేమడ తీయాలి. ఆ డబ్బును పిహెచ్సి వరకు ఆటో లో తీసుకెళ్ళి అక్కడ లాబ్ టెక్నీషియన్ అన్ని రకాల చెప్పి నట్టు చేసి రిపోర్ట్ ఇవ్వాలి. ఈ క్రమంలో బెనిఫిషర్ కు ఉన్న అంటువ్యాధులు ఆశలకు సంక్రమించే ప్రమాదం ఉన్నది. ఇధి ఆశా కార్యకర్తలకే కాదు. ఆశా కార్యకర్తల తోపాటు ప్రయాణికులకు ప్రమాదం. ఈ విధానం చాలా ప్రమాదకరం. దీన్ని కేవలము బెన్ఫిషర్ట్స్ ను పిహెచ్సి లకు పంపించి వరకే పరిమితం చేయాలని కోరుతున్నాము. పైన పేర్కొన్న హెచ్బి రద్దు చేయాలని %ఽ% టిబి టెస్ట్ పాత పద్ధతి ద్వారా చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము. ఈ విషయంపై రేపటి నుంచి ఆశా కార్యకర్తల పనులు చెయ్యరాని, మళ్లీ అధికారుల





వేధింపులు వస్తె నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ మండల నాయకులు కల్పన, సరోజన, రాజమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ లోక్ సభ నాయకుడు అదిర్ రంజన్ చౌదరి వైఖరి ఖండిస్తూ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ రామకోటి నాయక్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్లమెంటరీ కాంగ్రెస్ పక్షనేత అదిర్ రంజన్ చౌదరి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ దేశ రాష్ట్రపతిగా ఎన్డీఏ పక్షాలు ఒక సామాన్య గిరిజన మహిళను రాష్ట్రపతిగా నియమించడం కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడడం లేదని, ఒక గిరిజన మహిళ అని కూడా చూడకుండా పార్లమెంటరీ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత ఆదిర్రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేనియెడల రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్, జిల్లా



ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, తిరుపతి మధు, కొంతం శ్రీనివాస్, గోదుమల అశోక్, సానబోయిన మహిపాల్, ఆకుల క్రాంతి కుమార్, కోట వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద వితరణ

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** ఆకలితో ఉన్నవారికి అవసర సమయంలో పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చడంలో లభించే సంతృప్తి వెలకట్టలేనిదని రైస్ మిల్లెర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ పెద్దివెంకట్ నారాయణ గౌడ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మెంబెర్ లయన్ మాశెట్టి సంతోష్, సోమేశ్వర్ సంయుక్తంగా అమావాస్య రోజు సందర్భంగా వారి తండ్రి కీర్తిశేషులు మాశెట్టి సుధాకర్ జ్ఞాపకార్థం గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న చక్రాల బండి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా జనగామ ఎమ్మార్వో కార్యాలయం వద్ద అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్ మాశెట్టి సంతోష్ మాట్లాడుతూ పుట్టిన రోజుల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆకలితో ఉన్నవారికి ఆదుకునే ఆదుకునే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న పురప్రముఖులు మాట్లాడుతూ.... లయన్స్ నిర్వహిస్తున్న “మీల్స్ ఆన్ వీల్స్” కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్,నాగబండి ఉపేందర్, పెద్దివెంకట్ నారాయణ గౌడ్, మాశెట్టి అశోక్, మాశెట్టి రవీందర్ అధ్యక్షుడు కూతటి ఉప్పలయ్య, రీజియన్ చైర్మన్ గంగిశెట్టి



ప్రమోద్,పజ్జురి గోపయ్య, జిల్లా అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్,సి.హెచ్. హన్మంతరావు, ఎడమ సంజీవ రెడ్డి,కానుగంటి ముత్తయ్య, అల్లాడి ప్రభాకర్, మర్యాల అశోక్, సముద్రాల సందీప్, టీ. కృష్ణా రెడ్డి, చిదురాల బాబు, గట్టు శ్రీనివాస్, గౌడిశాల శివరామకృష్ణ, మర్యాల లక్ష్మణ్, మంత్రి రామానుజమ్, మర్యాల సత్తయ్య, శర్విరాల ఉపేందర్ పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్ వి కర్ణన్, మేయర్ సునీల్ రావు లు

## నాలుగో రోజుకు చేరుకున్న వీఆర్ఏ ల నిరవధిక సమ్మె

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని –వీఆర్ఏ జేఏసీ




నాయకులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట వీఆర్ఏ నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.... వీఆర్ ఏ లకు పే స్కెల్ అమలు చేయాలని, అర్హులకు పదోన్నతులు ఇవ్వాలని, 55 ఏళ్ల పైబడిన వీఆర్ ఏ ల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేంటనే విఆర్ఎ ల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల ఈ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరవధిక సమ్మె లో వీఆర్ ఏ జిల్లా నాయకులు సుంకేం తిరుపతి, దేగల గంగారాం, రేంటం వెంకటేష్, శంకర్, సతీష్, వీరయ్య, సంపత్ కుమార్, సాలయ్య, దీప, లక్ష్మీ, మానస, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జగిత్యాల 7వ వార్డ్ కొత్త బస్టాండ్ చౌరస్తా దగ్గర రోడ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు ఏర్పడటంతో ప్రయాణీకుల ఇబ్బందిని గమనించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి వెంటనే మొరంతో గుంతలను చదును చేయించారు. వెంట కౌన్సిలర్స్ పంబాల రాము, బొడ్ల జగదీష్, నాయకులు కూతురు శేఖర్, గంగాధర్, సానిటరి ఇన్స్పెక్టర్ అశోక్, రాము ఉన్నారు.



జగిత్యాల పట్టణానికి చెందిన రాచర్ల తిరుమల్, రోజా దంపతులు ఇటీవల కులాంతర వివాహం చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రోత్సహక బాండ్ రూ. 2.5 లక్షలను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ భోగ శ్రావణి ప్రవీణ్, డిఎస్డిఓ రాజ్ కుమార్, తదితరులు

## ముఖ్యమంత్రి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా చిందు హక్కుల



పోరాట సమితి అధ్యక్షులు గడ్డం మధు,బ్యాండ్ యూనియన్ అధ్యక్షుడు గడ్డం శంకర్, పట్టణ 12వ వార్డు మరియు పరిసర ప్రాంతాలకు చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు గురువారం జగిత్యాల నాయకులు ఉప్పారి రెడ్డి, పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షులు మేక పవన్ ల అధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీ లో చేరగా టీఆరెఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఫోరం ఉపాద్యక్షులు బోడ్ల జగదీష్, రూరల్ మండల రైతు బందు సమితి కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, నాయకులు కూతురు శేఖర్, సంగెం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పాలన అంటే అప్పులు చేయడమేనా!

అప్పుచేసి పప్పుకూడా అన్న సామెత పాతది. ఇప్పుడేమో అప్పుచేసి పప్పు బెల్లాలుగా పంచిపెట్టు అంటే బాగుంటుందేమో... ఎందుకంటే రాష్ట్రాలతో పాటు కేంద్రం కూడా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి ప్రజలకు కష్టాలు తెస్తున్నాయి. ఎవరికి వారు మాకు ప్రజల మద్దతు ఉందని, వారు ఓట్లేసారని చెబుతూ ఇష్టం వచ్చి నట్లుగా పాలన చేస్తున్నారు. పాలన అంటే విచ్చలవిడితనం కాదు. పాలన అంటే అప్పులు చేయడం కాదు. పాలన అంటే ప్రజలు హింసించడం కాదు. పాలన అంటే సొంతంగా డబ్బులు వెనకేసుకుని విలాసాలు కులకడం కాదు. ప్రత్యేక విమానాలు వేసుకుని విహారాలు తిరగడం కాదు. ప్రాజెక్టుల పేరుతో ప్రజల ధనాన్ని వృధా చేయడం కాదు. తమ ఇంట్లో నుంచి సంపాదించినట్లుగా పథకాలు,సంక్షేమం పేరుతో పందేరం చేయడం కాదు. ధర్మకర్తగా ఉంటూ ప్రజల డబ్బుతో అభివృద్ధి పనులు చేయాల్సిన పాలకులు లక్షలకోట్లు అప్పులు చేస్తున్నారు. పైగా ఫలానా అయన సమయంలోనే ఎక్కువ అప్పులు చేశారని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ వ్యవహారం అతిగా మారింది. ప్రజల కోసం అంటూ అప్పులు చేసి పప్పుబెల్లాలుగా పంచి పెడుతున్నారు. కేంద్రం కూడా ఇలాగే అప్పులు చేస్తూ పోతున్నది. ఈ క్రమంలో ప్రజల సమస్యలను పక్కకు పెట్టి, పంచుడు విధానం వచ్చి చేరింది. ఇలాంటి దానికి వీరికి అధికారం ఎందుకివ్వాలో ప్రజలు ఆలోచించాలి. ఉచిత పథకాలతో బొక్కసాన్ని కొల్లగొట్టడమే కాకుండా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ పోతే భవిష్యత్ ఎలా అన్న ఆందోళన కలుగుతోంది. పాలకులు మాత్రం తాముున్నంతలో సంపాదించు కోవడం, దోచిపెట్టడం అన్న చందంగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ చేసిన వ్ఆయక్యలు కనువిప్పు కావాలి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లను మభ్యపెట్టేలా ఉచిత పథకాలపై హామీలు ఇవ్వడం చాలా తీవ్రమైన అంశమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఈ అంశంపై ఒక దృఢ వైఖరిని అవలంబించడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తోందో చెప్పాలని కూడా ప్రశ్నించారు. హేతుబద్ధత లేని ఉచితాలను కఠినంగా నియంత్రించాలని కోరుతూ బీజేపీ నాయకుడు, న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్పై జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పార్టీలు ప్రకటించే ఉచితాలపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి సూచించారు. ఆ తర్వాత ఇలాంటి వాటిని కొనసాగించాలో లేదో తాము నిర్ణయిస్తామని జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు.

ఉచిత పథకాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేశారు. ఉచితాలను రాష్ట్రాల స్థాయిలోనే నియంత్రించాలని సీనియర్ అడ్వొకేట్ కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలియజేశారు. ఉచిత పథకాల అమలు వల్ల రాష్ట్రాలు దివాలా తీస్తున్నా యని పిటిషనర్ అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.70 లక్షలకోట్లు అప్పు ఉందన్నారు. ఇలా చేస్తూ పోతున్న పార్టీల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. నిజానికి ఇదో మంచి సూచన. దూకుడు మీదున్న పాలకులకు కళ్లె వేయాలి. ఉచిత పథకాల పేరుతో ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులను ఇష్టం వచ్చినట్లుగా పందేరం చేయడం ఎంతమాత్రం సహేతుకం కాదు. అలాగే అప్పులు చేయడం కూడా అంతే నేరంగా పరిగణించాలి. ప్రజలను చేవలేనివాళ్లుగా చేస్తున్న తీరు సరికాదు. 2014 మార్చి 31 నాటికి దేశ అప్పులు రూ.55.87 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఈ ఏడాది చివరినాటికి అవి రూ.152.17 లక్షల



కోట్లకు పెరగనున్నట్టు స్వయంగా కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా చెప్పింది. అంటే గత తొమ్మిదేండ్లలో కేంద్రం ఏకంగా రూ.96 లక్షల కోట్ల అప్పు చేసింది. 65 ఏండ్లలో దేశం చేసిన అప్పుల తో పోల్చితే మోదీ సర్కార్ కేవలం 9 సంవత్సరాల్లోనే రెట్టింపు అప్పులు చేసింది. తద్వారా దేశంలోని ప్రతి పౌరుని తలసరి అప్పును రెట్టింపు కంటే ఎక్కువకు పెంచింది. 2014 నాటికి దేశ జనాభా దాదాపు 129 కోట్లు. ఈ లెక్కన అప్పుడు తలసరి అప్పు సుమారు రూ.4.34 లక్షలు. ప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లకు చేరినట్టు భావించినా.. ప్రతి పౌరునిపై రూ.11 లక్షల రుణభారం ఉన్నట్టే. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా అదేబాటలో పయనిస్తున్నాయి. తెలంగాణ, ఎపిలు కూడా అప్పుల్లో మునిగి తేలుతున్నాయి. అప్పులు చేసి అభివృద్ధి చేసి, ఆస్తులను సృష్టించడం లేదు. వరదలు వస్తే కనీసం ప్రజలను ఆదుకోవడానికి మాత్రం చేతులు రావు. కానీ పంచడానికి మాత్రం వెనకాడడం లేదు. రాష్ట్రాల అప్పులను కంట్రోల్ చేయాల్సిన కేంద్రం కూడా విపరీతంగా అప్పులు చేయడం క్షమించరాని నేరంగా చూడాలి. పేదలకు ఇచ్చే సబ్సిడీలకు క్రమంగా మంగళం పాడుతున్న మోదీ ప్రభుత్వం ఇప్పటివరకు తెచ్చిన అప్పులతో ఎవరిని ఉద్ధరిస్తున్న దన్నదే ప్రశ్న. పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలను భారీగా పెంచి ఖజానాలో నింపుకొన్న రూ.లక్షల కోట్లను మోదీ సర్కార్ ఏం చేస్తున్నదో చెప్పాలి. ఇకపోతే అప్పులు చేయడమే కాదు ప్రభుత్వరంగసంస్థల ను నిస్సిగ్గుగా తెగనమ్మేస్తున్నారు.

ఇకపోతే అప్పులపై ఎపి ప్రభుత్వ వాదన కూడా వింతగా ఉంది. టీడీపీ హయాంలోనే అనవసర అప్పులు చేశారని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం పరిమితికి మించి ఏనాడూ అప్పులు చేయలేదని సమర్థించుకున్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమే ఎక్కువ అప్పులు చేస్తున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, మనకంటే ఇతర రాష్ట్రాలు ఇంకా ఎక్కువ రుణం తీసుకుంటున్నాయని గణాంకాలతో సహా వివరించారు. కాళేశ్వరంలో కోట్లు వృధా అయ్యాయని ప్రచారం సాగుతోంది. తెలంగాణలో కూడా ఉచిత పథకాలు, డబ్బుల పందేరాలు జూదాల్లా సాగుతున్నాయి. అయితే ఎవరెంత అప్పు చేశారో ఇటీవల కేంద్రం లోక్సభకు వివరించింది. దీనిని దృష్టిలో పెట్టుకుంటే పాలకుల అసమర్థ విధానాలు ప్రస్ఫుటంగగా కనిపిస్తున్నాయి. దీనిపై చర్చ జరగాలి. పార్లమెంటులో పథకాలపై చర్చించాలి. ఉచిత పథకాలు, డబ్బుల పందేరాలపై నియంత్రణ విధించాలి. లేకుంటే అప్పులు మాత్రమే మిగులుతాయి. పాలకులు చేసే ఈ పనులకు ప్రజల మద్దతు ఉందన్న ప్రచారం సరికాదు. ప్రజలు పాలనకు మాత్రమే ఓట్లు వేశారిన పాలకులు గగుర్తించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

## చిట్టాపురంలో సూరయ్య, సుశీల

దంపతులు%శీ%డే వారు. వీరికి కుమార్తె కుమారుడు. వృత్తిరీత్యా డ్రైవర్ గా పనిచేసే సూరయ్య పిల్లలను బాగాచదివించేవాడు. భవిష్యత్తులో ప్రయోజకులు కావాలని ఆరాటపడేవాడు.అందుకు తగ్గట్టు పిల్లలిద్దరూ బాగా కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకున్నారు.

ఇలా ఆనందంగా సాగిపోతున్న సూరయ్య జీవితంలో అనుకోని సంఘటన ఎదురైంది. విధి వక్రీకరిఏచిజది. తను నడిపిస్తున్న వాహనజ ప్రమాదానికి గురై కుడి కాలు విరిగిపోయింది. ఉద్యోగానికి పనికిరాడని తీసివేశారు. పాపం సూరయ్య చాలా దిగులుపడ్డాడు. చేయడానికి ఉద్యోగం, ఆదాయం లేక కుటుంబం నడవడం కష్టమైంది. తాను ఏమి చేయ లేని పరిస్థితి. కూలి పని చేసి భార్య కుటుంబాన్ని పోషించేది.

కొద్దిరోజులకు కుటుంబ సభ్యులు సూరయ్యను పట్టించుకోక ఆత్మీయ పలకరింపులు లేకుండా కరువైపోయాయి. ఇంతకుముందు తాను ఆరోగ్యంగా ఉన్నప్పుడు పట్టించుకున్న భార్య పిల్లలు ఇప్పుడు పూర్తిగా విరుద్ధంగా ఉన్నారు. ఇది ఎంతగానో కుంగ తీసింది.

ఒకరోజు రాత్రి బాగా ఆలోచించి సూరయ్య ఒక నిర్ణయం తీసుకున్నాడు. అనాధాశ్రమానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడువుగా ఆలస్యం చేయకుండా ,తను వేసుకునే బట్టలు సర్దుకుని ఎవరికి చెప్పకుండా పక్క గ్రామంలోనున్న ఆశ్రమానికి చేరుకున్నాడు.అక్కడ హాయిగా



సమయానికి భోజనం చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆనందంగా ఉన్నారు సూరయ్య ఇంటి నుండి వెళ్లిపోయిన సూరయ్య గురించి భార్య పిల్లలు అంతటా వెతికి, చివరకు అనాధాశ్రమంలో ఉన్న సూరయ్య దగ్గరికి చేరుకొని ఇంటికి రమ్మని ప్రాధేయపడ్డారు.కానీ సూరయ్య ఇష్టపడలేదు. తనకిక్కడే బాగుందని వారందరూ తనకు ఆత్మీయలేనని, వారి పలకరింపులతో తను ఆరోగ్యంగా ఉన్నానని తన జీవితమంతా ఇక్కడే గడుపుతానని సూటిగా చెప్పాడు. ఆత్మీయత కరువైన ఇంట్లో నేను ఉండలేనని వారిని వెళ్లి పొమ్మని చెప్పాడు.ఇంత బతిమాలిన కూడా సూరయ్య తన మనసును మార్చుకోలేదు. చేసేది లేక భార్య పిల్లలు బాధతో వెళ్లిపోయారు. ఇప్పుడు సూరయ్యకు అనాధాశ్రమమే ఆనంద నిలయంగా మారింది.

నీతి:
వృద్ధాప్యంలో కావాల్సింది ఆత్మీయ పలకరింపులే

పి. స్నేహలత
పదవ తరగతి
జడ్పీ స్కూల్
రాయిలాపూర్
మండలం: రామాయంపేట జిల్లా: మెదక్

# చట్టాలు రాజకీయ పార్టీలకు వర్తించవా ?

### ఇడి ఉనికినే ప్రశ్నించడం దారుణం

### సుప్రీం తీర్పుతో మరింత బలంగా మారిని ఇడి

న్యూఢిల్లీ,జూలై28 ): చట్టాల గురించి తెలిసిన నేతలే దాన్ని ఉల్లంఘిస్తున్నారు. చట్టాలు చేసిన పాలకులే నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇడి అధికారాలపై ప్రశ్నించిన కార్తీ చిదంబరం, మహబూబా ముఫ్తీలు సుప్రీం ముందు బొక్కబోర్లా పడ్డారు. ఇది వారికే కాదు..చట్టాలను ప్రశ్నిస్తున్న వారికి గుణపాఠం కావాలి. మనీలాండరింగ్ కేసుల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరక్టరేట్ అధికారులకు విస్తృతమైన అధికారాలున్నాయంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు నేతలకు చెంపపెట్టు.

విచారణ, అరెస్టులు, ఆస్తుల స్వాధీనం తదితర విషయాల్లో ఈడీ అధికారులకు అమితమైన అధికారాలున్నాయి. అయితే దీనిని వారు సవాల్ చేసి ఇడి అధికారాలను మరింత బలంగా ప్రజలకు తెలయిచేశారు. ఈ విషయంలో సుప్రీం చేసిన వ్యాఖ్యలు నేతలకు కనువిప్పు కావాలి. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని కొన్ని ప్రొవిజన్ల మీద అభ్యంతరం వ్యక్తంచేస్తూ దాఖలైన పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. సోదాలనుంచి ఆస్తుల స్వాధీనం వరకూ ఈడీ అధికారులు ఏమైనా చేయవచ్చునని చెప్పడం, అరెస్టులకు కారణం చెప్పనక్కరలేదని అనడం, బెయిల్ షరతులను ఎత్తిపట్టడం వంటివి ఈడీ భవిష్యత్తు చర్యలను తీవ్రంగా ప్రభావితం చేసే అంశాలుగా చూడాలి. ఈ తీర్పుతో ఇకముందు ఇడి మరింతగా కోరలు సాచనుంది. ఈ చట్టం సక్రమమైదేనని చెప్పడం ద్వారా ఇడిని సుప్రీం మరింత బలోపేతం చేసింది. అలాగే మనీలాండరింగ్కు పాల్పడే నేతలకు మెచ్చరిక చేసింది. చట్టంలోని కఠినమైన ప్రొవిజన్లను పిటిషనర్లు సవాలు చేశారు. మనీలాండరింగ్ చట్టం కింద ఈడీకి ఉన్న అధికారాలు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ వెలుపల ఉన్నాయనీ, అయితే, ఈడీ అధికారులు పక్రియలో పోలీసుల్లాగానే వ్యవహరిస్తున్నందున దర్యాప్తు సమయంలో సీఆర్పీసీని అనుసరించాలన్నది వాదన. వివిధదశల్లో ప్రాథమిక హక్కులు, నిందితుడి కనీస హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయో పిటిషనర్లు తెలియచేశారు. అయితే పిటిషనర్ల వాదనలన్నింటినీ సుప్రీంకోర్టు పూర్తిగా కొట్టివేయడం ద్వారా ఇడి విచారణలను ప్రభావితం చేయలేమని చెప్పింది. మరోవైపు దర్యాప్తు సంస్థలను ప్రయోగించి కేంద్రప్రభుత్వం రాజకీయప్రత్యర్థులను వేధిస్తున్నదంటూ విపక్షాలు కొత్త రాష్ట్రపతి ముర్ముకు ఇటీవలే ఓ లేఖ రాశాయి. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీని రోజులతరబడి ఈడీ తిప్పుతున్న నేపథ్యంలో విపక్ష నేతలం తా ఒక్కటికావడాన్ని అధికారపక్షం దివాలా కోరుతనంగా విమర్శిస్తున్నది. విచారణ అన్నదే వద్దన్నరీతిలో కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. తామంతా సానబెట్టిన నిఖార్సయిన నేతలుగా ప్రకటించుకున్నారు. అలా అయితే ఇడి విచారణలో నిజాలు నిగ్గుతేలాలి. ఇంతకాలంఅధికారం వెలగబెట్టిన నేతలంతా అనేక ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారు. వారంతా ఇప్పుడు విచారణ అంటే విధించడం అన్నరీతిలో వాదిస్తున్నారు. ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రులు, కాంగ్రెస్, జేడీఎస్ సీనియర్ నాయకులు,ఉత్తర్ప్రదేశ్లో సమాజ్ వాదీ నాయకులదీ అదే పరిస్థితి. పశ్చిమబెంగాల్లో మమత మేనల్లుడు, కీలకమైన తృణమూల్ మంత్రులను ఈడీ పలుకేసుల్లో ప్రశ్నిస్తున్నది. జమ్మూ కశ్మీర్లో అబ్దుల్లా కుటుంబీకులను, మెహబూబా ముఫ్తీనీ ఈడీ ఊపిరి తీసుకోనివ్వడం లేదు. అందుకే వీరంతా జట్టుకట్టి ఇడి ఉనికినే ప్రశ్నించాలనుకున్నారు.అందుకే గత పదేళ్ళలో ఈడీ దాడులు దాదాపు ముప్పైరెట్లు పెరిగాయి. సుప్రీం తీర్పుతో అనేక కేసుల్లో ఉన్న వారికి భయం పట్టుకుంది.

# ముగిసిన ఆషాడ మాసం

### చివరి అమావస్యను చుక్కల అమావాస్యగా పరిగణింపు

తిరుమల,జూలై28 : నేడు చుక్కల అమావాస్య. ఆషాఢమాసంలోని చివరి రోజైన అమావాస్యను చుక్కల అమావాస్య అంటారు, దీని గురించి ఆధునిక కాల యువతకు అంతగా తెలిసి ఉండదు. ఈ రోజున పితృదేవతలను స్మరించుకున్నా, గౌరీవ్రతం చేసినా, దీపపూజ నిర్వహించినా గొప్ప ఫలితం దక్కుతుందని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. అమావాస్య రోజు సూర్యుడు, చంద్రుడు ఆకాశంలో ఒకే చోట సమీపంగా చేరినప్పుడు అమావాస్య ఏర్పడుతుంది. తర్వాత సూర్యుని నుండి చంద్రుడు ప్రతిదినం తూర్పువైపు కదులుతాడు. ఈ చంద్రగతి ఆధారంగా చంద్రామానం ఏర్పడుతుంది. సూర్యుని నుండి చంద్రుడు 12 డిగ్రీలు నడిస్తే ఒక తిథి అవుతుంది. ఇలాగ ఒక అమావాస్య నుండి ఇంకో అమావాస్య వరకు 29 రోజుల 44. నిమిషాల 2.87 సెకండ్ల కాలం జరుగునని వేద జ్యోతిషం తెలుపుతుంది. ఈ అమావాస్యకు పితృ దేవతలు అదిపతులుగా ఉంటారు. పంచాంగ ప్రకారం జనవరిలో వచ్చే మకర సంక్రాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో, జులై మాసంలో వచ్చే కర్కాటక సంక్రాంతికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మకర సంక్రాంతి సమయంలో ఉత్తరాయణం మొదలైతే, కర్కటక సంక్రాంతికి దక్షిణాయణం మొదలవుతుంది. దక్షిణాయణ కాలంలో పితృ దేవతలు మనకు సమీపంలోనే ఉంటారని చెబుతారు. అందుకనే దక్షిణాయణంలో వచ్చే తొలి అమావాస్య రోజున వారికి ఆహ్వానం పలుకుతూ తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. అదే చుక్కల అమావాస్య. ఇక ఆషాఢమాసంలో చేసే జపతపాలకు, దానధర్మాలకు విశేషమైన ఫలితం లభిస్తుందని కూడా పెద్దల మాట. కాబట్టి ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృకర్మలు నిర్వహించి వారి పేరున పేదలకు దాన ధర్మాలు చేసినా పెద్దల ఆత్మశాంతిస్తుంది.

# "విశ్వ మానవుడు సి.నా.రె"

### జూలై 29... సి.నారాయణ రెడ్డి జయంతి

డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురు పూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారా యణ రెడ్డి' %--% అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిర పడింది. హనుమాజి పేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటి నుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునేవారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించేవారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథాగానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే %--% అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువు తున్నప్పుడు వ్రాసిన..."మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో"

అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు %--

%"వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె
ఉన్నవానికింతన్న వీడుదా
మన్న గుండె లేదాయె"

వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో %--

%విజయంబు సాధించినావా %--% విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియటును (1948%--%49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమ రావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమం లోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక %--% 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీకవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణా రావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954%--%55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958%--%59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో %--% 'ఆధునికాంధ్ర కవిత్వము %--% సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్'




అయ్యారు. 1976లో ఆచార్యులై,1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు %--% గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి %--%"ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..."పేరేమో సింగిరెడ్డి, నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయకవిత చదవగాబీ సభంతా హర్ష



ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4%--9--%1981 నుండి 7%--8--%1985 వరకు, సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాత కోత్సవం తెలుగులో నిర్వహింప బడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు" నిర్వహించింది ఈ తెలుగు విశ్వ విద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయంలోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలు కొని, %--% 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు.

'మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో %--% తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'%--%'విశ్వంభర'ను నిర్మించడంలో,'మట్టి%--%మనిషీ%--%ఆకాశం' వంటి వచనకవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతు వర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్యరచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుటమవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం %--% "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలనచిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్ర జైన్, ఉషాఖన్నా, బప్పీలహరి %--% వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# శాంతించిన మూసీ నది

మొదటిపేజీ తరువాయి..

వదలుతున్నట్టు పేర్కొన్నారు. బుధవారం జంట జలాశయాలకు వరద ఉధృతి పెరగడం వల్ల మూసీ ఉగ్రరూపం దాల్చింది. భారీ వరదలతో మూసీ చుట్టుపక్కల బస్తీలు, కాలనీల ప్రజలు బిక్కుబిక్కుమంటు గడిపారు. స్థానికులను జీహెచ్ఎంసీ, పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. చాదర్‌ఘాట్, మూసారంబాగ్ వంతెనలు, హిమాయత్‌నగర్, మంచిరేవుల కాలినడక వంతెనలపై నుంచి వరద పొంగడంతో కొన్ని గంటలపాటు రాకపోకలను నిలిపివేసి, ప్రవాహం తగ్గాక పునరుద్ధరించారు. హైదరాబాద్‌లో ఉప్పొంగుతున్న మూసీ నదితో



పరివాహక ప్రాంత ప్రజల భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. జంట జలాశయాలకు భారీ వరదలతో పొంగిపొర్లుతున్న మూసీ.... వంతెనలను, పరివాహక ప్రాంతంలోని కాలనీలను ముంచెత్తుతోంది. భారీ వర్షాలకు చెరువులు ఇప్పటికే నిండుకుండల్లా మారటంతో దిగువనున్న బస్తీలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధి, వికారాబాద్, అనంతగిరి కొండల్లో భారీవర్షం కురవడంతో జంటజలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల్లోకి వరద పోటెత్తింది. ఈ రెండింటిలోకి బుధవారం సాయంత్రానికి 15 వేల క్యూసెక్కుల వరద రాగా.. వచ్చిన దాన్ని వచ్చినట్లు అధికారులు దిగువకు విడిచి పెట్టారు. ఉస్మాన్‌సాగర్‌లోకి రికార్డు స్థాయిలో వరద చేరింది. దాదాపు దశాబ్దం తర్వాత 15 గేట్లలో 13 గేట్లను ఆరడుగుల మేర ఎత్తడం గమనార్హం. 2020 అక్టోబరు నాటి వరదల్లో హిమాయత్‌సాగర్‌లోకే భారీగా వరద చేరడంతో మూసీలోకి విడిచిపెట్టారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌లో 17 గేట్లకు.. 8 గేట్లను 3 అడుగుల మేర ఎత్తి జలాలను కిందికి విడిచిపెట్టారు. వరద పరిస్థితిని అంచనా వేసేందుకు జలమండలి ఎండీ దానకిషోర్, వివిధ శాఖల అధికారులు జంటజలాశయాలను పరిశీలించారు.

బుధవారం రాత్రికి వరద తగ్గుముఖం పట్టింది. మరోవైపు భారీ వరదలతో మూసీ చుట్టుపక్కల బస్తీలు, కాలనీల ప్రజలు బిక్కుబిక్కుమన్నారు. స్థానికులను జీహెచ్ఎంసీ, పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. చాదర్‌ఘాట్, మూసారంబాగ్ వంతెనలు, హిమాయత్‌నగర్, మంచిరేవుల కాలినడక వంతెనలపై నుంచి వరద పొంగడంతో కొన్ని గంటలపాటు రాకపోకలను నిలిపివేసి, ప్రవాహం తగ్గాక పునరుద్ధరించారు. జయశంకర్ భూపాలపల్లి,జూలై28: కాళేశ్వరం వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతోంది. ప్రధాన పుష్కరఘాట్ వద్ద 11.040 మీటర్ల ఎత్తులో ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు లక్ష్మీ(మేడిగడ్డ) బ్యారేజీలోని మొత్తం 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 7,31,240 క్యూసెక్కులుగా ఉంది. సరస్వతి(అన్నారం) బ్యారేజీలోని మొత్తం 66 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 1,93,613 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం 10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 0.44 టీఎంసీలకు చేరింది. హైదరాబాద్‌లో మళ్లీ నల్లటి మబ్బులు కమ్మేశాయి. వర్షం దంచికొట్టింది. నగరమంతటా జోరు వాన కురిసింది. జోరువానకు హైదరాబాద్ మళ్లీ అతలాకుతలమవుతోంది. అనేకచోట్ల ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. ట్రాఫిక్ జామ్స్‌తో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు . ఆఫీసులు, కాలేజీల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో కావడంతో.. వరదనీటిలో ప్రయాణం నరకప్రాయంగా మారింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మరోమారు గురువారం భారీ వర్షం కురిసింది. మదాపూర్, షేక్‌పేట, టోలిచౌకి, రాయదుర్గం, గండిపేట, రాజేంద్రనగర్, కిస్మత్‌పర్, బండ్లగూడ జాగీర్ ప్రాంతాల్లో వర్షం పడింది. అత్తాపూర్, శివరాంపల్లిలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. కూకట్‌పల్లి, ఎల్లమ్మబండ, గోల్కొండతో పాటు తదితర ప్రాంతాల్లోనూ వర్షం కురియగా.. వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, చింతల్, గాజులరామారం, సుచిత్ర, ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లి, కొంపల్లి భారీ వర్షం కురియడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. మారేడ్‌పల్లి, రాణిగంజ్‌తో సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, బేగంపేట్, ప్యారడైజ్, చిలకలగూడలో వర్షం కురుస్తున్నది. వర్షానికి షేక్‌పేటలో రోడ్లు జలమయమయ్యాయి. ఇదిలా ఉండగా.. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జీహెచ్ఎంసీ, ఈవీడీఎం డైరెక్టర్ ట్వీట్ చేసింది. వర్షం హెచ్చరికల నేపథ్యంలో డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమై రంగంలోకి దిగాయని పేర్కొంది.

హైదరాబాద్‌లో వర్షాలపై మేయర్ సమీక్ష నిర్వహించారు. జోనల్ కమిషనర్లతో ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించిన మేయర్ విజయలక్ష్మి, ప్రజలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు, సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి పిర్యాదులు రాగానే వెంటనే స్పందించాలని, క్షణాల్లో స్పాట్‌కెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు. యంత్రాంగమంతా 24గంటలూ అందుబాటులో ఉండాలని మేయర్ విజయలక్ష్మి ఆదేశించారు. ప్రజలు అత్యవసర సమస్యలుంటే కంట్రోల్ రూమ్ నంబర్స్‌కు సంప్రదించాలని సూచించారు. కాగా ఈ మధ్య షియర్ జోన్‌తో పాటు, రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలోని జిల్లాలతో పాటు రాజధాని కూడా భారీ వర్షం కురుస్తున్న విషయం తెలిసిందే. అప్పటికప్పుడే మబ్బులు ఏర్పడి.. భారీ వర్షం కురుస్తుంది.రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇ ఉత్తర-దక్షిణ ద్రోణి.. ఉత్తర-దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి ఇంటీరియర్ తమిళనాడు మీదుగా కొమరం వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. శనివారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.



## సాగర్ ఎడమ కాలువనుంచి నీరు విడుదల

### పూజలు చేసి విడుదల చేసిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నాగార్జునసాగర్,జూలై28: నాగార్జున సాగర్ ఎడమ కాలువకు మంత్రి జగదీశ్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. పెద్దవూర మండలం పొట్టిచెల్మ వద్ద ఎమ్మెల్యేలు నోముల భగత్, సైదిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి ఎడమ కాలువకు నీటిని విడుదల చేసిన మంత్రి.. కృష్ణమ్మకు సారె సమర్పించారు. అనంతరం మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. జులై నెలలో నీటిని విడుదల చేయడం గత దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారని చెప్పారు. మొత్తం 6.50 లక్షల ఎకరాలకు నీరందించేందుకు ప్రణాళికలు రూపొందిం చామన్నారు. ఎడమ కాలువ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.16 లక్షల ఏకరాలలో పంట సాగవుతున్నదని వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో 1,45,727 ఎకరాలు, సూర్యాపేట జిల్లా పరిధిలో 1,45,727 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 2,41,000 వేల ఎకరాలు సాగుబడిలో ఉన్నాయని తెలిపారు.

ఇక నల్లగొండ జిల్లాకు 18 టీఎంసీలు, సూర్యాపేట జిల్లాకు 18 టీఎంసీలు, ఖమ్మం జిల్లాకు 29 టీఎంసీలు అందుతున్నాయని చెప్పారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నదని, తద్వారా ఆయకట్టు రైతాంగానికి సకాలంలో నీరు అందుతుందన్నారు. కిందటేడాదితోపోల్చితే సాగర్ జలాశయానికి అదనంగా నీరు వచ్చిచేరుతున్నదని వెల్లడించారు.

## రామప్ప దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**యునెస్కో నిబంధనల మేరకు సత్వర చర్యలు**

**అధికారులతో సమీక్షించిన పర్యాటక శాఖ కార్యదర్శి**

ములుగు,జూలై28: ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. గురువారం ములుగు కలెక్టరేట్ సమావేశ



మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య అధ్యక్షతన 'పాలంపేట స్పెషల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ' తొలి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొని యునెస్కో విధించిన ఎనిమిది అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు నిచ్చే క్రమంలో యునెస్కో ఎనిమిది అంశాలలో షరతులతో కూడిన పనులు చేపట్టాలని సూచించిందన్నారు. అందులో మొదటి నిబంధన మేరకు రామప్ప దేవాలయానికి హద్దులు నిర్ణయించడం తోపాటు బఫర్ జోన్ నిర్ణయించాలని పేర్కొన్నట్లు ఆయన వివరించారు. దీనికోసం పాలంపేట స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుచేసి.. కలెక్టరేట్ లో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అథారిటీ ఆధ్వర్యంలో హద్దులు నిర్ణయించి బఫర్ జోన్లను నిర్ణయించనున్నట్లు ఆయన తెలిపారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ద్వారా కంబోడియా, థాయిలాండ్, ఇండోనేషియా వంటి దేశాల్లో పర్యటించి రామప్ప దేవాలయంతో పోలిన దేవాలయాలను గుర్తించి పరిశోధన నివేదిక సిద్ధం చేస్తున్నదని తెలిపారు. యునెస్కో నిబంధనల మేరకు రామప్ప దేవాలయ పరిరక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో బ్జడెట్ ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రామప్ప సరస్సు సైతం సంరక్షించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కాకతీయ వారసత్వ సంపద గురించి సిబ్బందికి సమాజానికి అవగాహన కల్పించేందుకు వర్కు షాపులను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ, ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా అడిషనల్ కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వై వి గణెశిష్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్, పాలంపేట స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యులు, కాకతీయ హెరిటేజ్ సభ్యులు పాండురంగారావు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సబర్ డెయిరీకి మోడీ శంకుస్థాపన

పాల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్న ప్రధాని

గాంధీనగర్,జూలై28: గుజరాత్ పర్యటనలో ఉన్న మోడీ అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సబర్కాంత జిల్లోలోని గదోడ చౌకిలో సబర్ డెయిరీకి సంబంధించి ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ... మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎంతో మేలు జరగనుందని తెలిపారు. వందలో కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్ట్ వల్ల పాల ఉత్పత్తులు మరింత పెరిగి... గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుందని చెప్పారు. అంతు కాకుండా చాలా మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు మోడీ తెలిపారు. ÷రిత్తం 10 వేల మందితో ఏర్పాటు చేసిన ఫార్మర్ ప్రొడ్యూసర్ అసోసియేషన్... ఇప్పుడు 100 శాతం ఫలితాలను రాబడుతోందని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో మోడ్రన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా పనులు వేగంగా జరగడంతో పాటు అధిక ప్రయోజనాలు కలగునున్నట్లు మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ సీఎం భూపేంద్ర భాయి పటేల్, రాష్ట్ర మంత్రులు జగదీశ్ భాయి విశ్వ కర్మ, గజేంద్ర సింగ్ పార్మార్, కుబేర్ భాయి దిండోర్, ఎంపీలు సీఆర్ పాటిల్, దీప్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ బాధిత విద్యార్థులకు షాక్

**వారికి సీట్లు ఇవ్వలేమన్న కేంద్రం**

న్యూఢిల్లీ,జూలై28: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించిన తర్వాత అక్కడి నుంచి తట్టాబుట్టా సర్దుకుని స్వదేశానికి చేరుకున్న భారతీయ విద్యార్థులకు కేంద్రం షాకిచ్చింది. సగం చదువులతో ఉక్రెయిన్ నుంచి వచ్చి ఇక్కడ వాటిని పూర్తి చేస్తామంటే కుదరదని స్పష్టం చేసింది. రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ విషయాన్ని వెల్లడించింది. దేశంలోని క్షేత్రస్థాయి పరిస్థితులు ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులు చదువును కొనసాగించేందుకు అనుమతించవని పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత దాదాపు 20 వేల మంది విద్యార్థులు భారత్‌కు తిరిగి వచ్చారు. తమ చదువులు సగంలో ఆగిపోవడంతో మిగతా చదువును పూర్తి చేసేందుకు తమకు అనుమతి ఇవ్వాల్సిందిగా వారంతా భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అయితే, ప్రస్తుతానికైతే వారికి అనుమతి ఇవ్వలేమని కేంద్రం తేల్చి చెప్పింది. క్రెయిన్ విద్యాశాఖ అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతున్నామని, ఆన్‌లైన్ కోర్సులను కొనసాగించేందుకు వారు హామీ ఇచ్చారని కేంద్రం పేర్కొంది. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం 1956, నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం 2019 ప్రకారం.. ఏదైనా విదేశీ మెడికల్ కాలేజీ నుంచి వచ్చిన భారతీయ వైద్య విద్యార్థులకు ఇక్కడి మెడికల్ కళాశాలలో వసతి కల్పించడానికి కానీ, లేదంటే బదిలీ చేయడానికి సంబంధించిన నిబంధనలు లేవని స్పష్టం చేసింది. ÷లింద్ర చేసిన ఈ ప్రకటన తర్వాత యుక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థు తీవ్ర నిరాశకు గురయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. తామిక్కడ చదువును కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### అర్పితా ముఖర్జీ రెండో ఫ్లాట్‌లోనూ భారీగా నగదు పట్టివేత

కోల్‌కత,జూలై28:ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇడి సోదాల్లో అర్పితా ముఖర్జీ రెండో ఫ్లాట్‌లో కూడా భారీ మొత్తంలో నగదు బయటపడింది. పార్థ చటర్జీ సన్నిహితురాలైన అర్పితా ముఖర్జీ ఫ్లాట్‌లలో ఇడి అధికారులు గత రెండు రోజులుగా సోదాలు నిర్వహించారు.. స్థానిక బెల్ఘరియా ప్రాంతంలోని అర్పితా ముఖర్జీ నివాసంలో తెల్లవారుజామున నుండి 18 గంటల పాటు నిరంతరాయంగా సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పది ట్రంకు పెట్టెల నుండి గుట్టలుగా బయటపడిన నగదును లెక్కించేందుకు మూడు నగదు కౌంటింగ్ యంత్రాలను వినియోగించినట్లు వివరించారు. రూ.29 కోట్ల నగదును వెలికితీసినట్లు తెలిపారు. గతవారం జరిగిన సోదాలతో కలిపి మొత్తం రూ. 50 కోట్ల నగదు, ఐదు కేజీల బంగారం, భారీ మొత్తంలో విదేశీ మారక ద్రవ్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి వెల్లడించింది. ఇటీవల ఇడి విచారణలో ఆర్పితా ముఖర్జీ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. మంత్రి తన ఇంటినీ చిన్న సైజు బ్యాంకులా మార్చేశారని, అక్కడే కూడగట్టిన డబ్బంతా దాచేవారని తెలిపారు. తన ఇంట్లోని ఓ గదిని చటర్జీ డబ్బు దాచేవారని, ఆ గదిలోకి కేవలం చటర్జీ, ఆయన మనుషులకు మాత్రమే ప్రవేశం ఉండేదని తెలిపారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సీజనల్ వ్యాధులు సోకకుండా చూసుకోవాలి

### ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి గంగుల

కరీంనగర్,జూలై28: వర్షాలు, వరదలతో వచ్చే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అయితే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రతను కాపాడుకోవాలన్నారు.గురువారం మంత్రి ప్రభుత్వ ప్రధాన దవాఖానను సందర్శించారు. వార్డుల్లో తనిఖీలు చేసారు. రోగులను పరామర్శించి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. తీసుకోవాల్సిన చర్యల పై వైద్యాధికారులకు సూచనలు చేసారు. క్యాంటీన్ పరిశీలించి..పలువురికి భోజనాన్ని వడ్డించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో విషజ్వరాలు,డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. జ్వరం వస్తే ప్లేట్ లెట్లు తగ్గడం సాధారణమే. ప్లేట్ లెట్స్ తగ్గినంత మాత్రానా ప్రజలు భయాందోళనకు గురికావల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో మందులకు కొరత లేదని, ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, మేయర్ వై సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా ప్రధాన దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రత్నమాల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జువేరియా, ఆర్ ఎమ్ ఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తాం

### శక్తిమాన్ ఇండస్ట్రీని సందర్శించిన మంత్రి నిరంజన్

హైదరాబాద్,జూలై28: వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ప్రోత్సహించే క్రమంలో గుజరాత్ రాష్ట్రం రాజ్ కోట్‌లోని శక్తిమాన్ ఇండస్ట్రీని మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాగునీటి రాకతో తెలంగాణ కూలీలంతా రైతులుగా మారారు. క్షేత్రస్థాయిలో కూలీల కొరత తీవ్రంగా ఉన్నది. గత ఏడేళ్లలో తెలంగాణ రాష్ట్రాని దేశంలోని 11 రాష్ట్రాల నుంచి వచ్చి వ్యవసాయ కూలీలుగా, వ్యవసాయ అనుబంధ రంగాలలో కూలీలుగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. యూపీ, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి కూలీల రాక ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయంలో వీలైనంత తొందరగా రైతాంగాన్ని యాంత్రీకరణ వైపు మళ్లించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. మన దేశంలో చిన్న కమతాలకు అనుగుణంగా యాంత్రీకరణను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్‌కోట్‌లో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో చేస్తున్న వ్యవసాయ పరికరాలు, వేరుశెనగ ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. రోబోటిక్ టెక్నాలజీతో వ్యవసాయ పరికరాలు తయారు చేస్తున్న శక్తిమాన్ కంపెనీ తెలంగాణలో యూనిట్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ప్రభుత్వపరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, అగ్రోస్ ఎండీ రాములు, అగ్రోస్ జీఎం రాజమౌళి తదితరులు ఉన్నారు. అంతకు ముందు ప్రముఖ జ్యోతిర్లిగం సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

## నూతన విద్యావిధానం పేరుతో స్కూళ్ల మూసివేత తగదు

విజయవాడకు చేరుకున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీల బస్సుయాత్ర

విజయవాడ,జూలై28 : నూతన విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలల నుండి మూడు, నాలుగు, ఐదు తరగతులను వేరు చేసే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని బడికోసం బస్సు యాత్రలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు హెచ్చరించారు. పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేపట్టిన బడి కోసం బస్సుయాత్ర గురువారం విజయవాడకు చేరుకుంది. ఎమ్మెల్సీలు ఒక పాఠశాలకు చేరుకోగానే అక్కడి చిన్నారులు బడి ఇక్కడే ఉండాలని కోరారన్నారు. పాఠశాల విద్యా కమిటీలు, పంచాయతీల తీర్మానాలు లేకుండా ప్రభుత్వం పాఠశాలల విలీనానికి సిద్ధమైందని ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ యాత్ర పలాస నుంచి పెనుగొండ వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కూల్‌కు వెళ్లి అక్కడి సమస్యలు తెలుసుకుంటున్నా మన్నారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి చదువుకున్న స్కూల్‌కు వెళ్లామని, తాము ఎక్కడికి వెళ్లినాప్రభుత్వం నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పాఠశాలల విలీనం వద్దని కోరుతున్నారని చెప్పారు. ఒక్కసారి ప్రభుత్వం బయటకొచ్చి చూస్తే ఎంతమంది పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే హక్కు తమకు ఉందని, జీతం తీసుకునే ఉపధ్యాయులకు కూడా ఉందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. 3, 4, 5 తరగతులు విలీన పక్రియ ఆపాలని, పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో చేపట్టిన బస్సు యాత్ర మైలవరం నెంబర్ 4 స్కూల్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా పిడిఫ్ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాఠశాల 3,4,5, విలీన పక్రియ నిలుపుదలచేయాలని పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియాలు సమాంతరంగా నడపాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసే విధంగా విలీన పక్రియ ప్రవేశపెట్టిందన్నారు. మినిమం టైమ్ స్కేల్ పొందే ఉద్యోగుల ద్వారా బోధన కొనసాగిస్తూ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకుండా ఉన్న ఉపాధ్యాయులపై పనిబారం మోపుతుందని, బోధన సమయంలో రకరకాల యాప్‌ల కోసం కేటాయించి పని ఒత్తిడి పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విలీన పక్రియ ప్రజలకు ఆమోదియోగంగా లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రత్యక్షంగా విలీనం అవుతున్న పాఠశాల వద్దకు వెళ్లిన క్రమంలో అనేక వాస్తవాలు వెలుగు చూపుతున్నాయని తెలిపారు. సీనియర్ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ తప్పు ప్రచారం చేస్తున్నారని వాస్తవాలు ఏమిటో కిందకి వెళ్లి పరిశీలించాలని సూచించారు. విలీన పక్రియ తక్షణమే నిలిపివేయాలని జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మైలవరం గ్రామంలో నంబర్ 4 ప్రాథమిక పాఠశాల బార్సు హై స్కూల్లో విలీలన్నీ విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకించాలని ప్రభుత్వం తక్షణమే విలీన పక్రియ ఆపాలని ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వై.వెంకటేశ్వర్లు, షేక్ షాబ్జి, వై.శ్రీనివాసులురెడ్డి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మనోహర్, సుందర్‌రావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కే.ప్రసన్నకుమార్, రాష్ట్ర కార్యదర్శి ఏ.అశోక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు జిల్లా కార్యదర్శి సి.హెచ్ వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పి.సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పేరుతో కోట్లు దండుకున్నారు

### మైదానప్రాంతంలో ప్రాజెక్ట్ ఎవరైనా కడతారా

### కమిషన్ల కక్కుర్తితోనే ప్రజాధనం వృధా

### మండిపడ్డ మాజీ ఇరిగేషన్ మంత్రి పొన్నాల

హైదరాబాద్,జూలై28: మైదాన ప్రాంతంలో ప్రాజెక్టు కట్టిన చరిత్ర కెసిఆర్‌దే అని మాజీమంత్రి పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. ఎవరైనా మైదాన ప్రాంతంలో ప్రాజెక్టులు కడతారా అని ప్రశ్నించారు. ఇదేనా నీ ఇంజనీరింగ్ అంటూ



మండిపడ్డారు. అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను కొంగముక్కు అంటూ సెటైర్ వేశారు. అనుభవరాహిత్యం, అహంకారం తోడైన వ్యక్తి కేసీఆర్ అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కల్వకుంట్ల కుటుంబానికి కమిషన్ల పండించిందని విమర్శించారు. కాళేశ్వరం నీళ్లతో ప్రయోజనం ఉందా నిరుపిస్తారా అని కేసీఆర్‌కు పొన్నాల ఛాలెంజ్ విసిరారు. చరిత్రలో నిరుపయోగమైన ప్రాజెక్టు కట్టిన చరిత్ర కేసీఆర్ దే అంటూ యెద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాల ప్రయోజనం కోసం లోపాయికారీ ఒప్పందతోనే కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారన్నారు. మల్లన్నసాగర్‌లో 50 టీఎంసీలు నింపే దమ్ము కేసీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. డిజైన్ లోపం బయటపడుతుందనే ప్రాజెక్టుల దగ్గరికి ఎవర్నీ పోనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల దగ్గర తామేమైనా బాంబులు పెడుతామా అంటూ నిలదీశారు. ఎవర్నీ అడిగి కేసీఆర్ ప్రాజెక్టులు కడుతున్నారన్నారు. తెలంగాణలో నీళ్ల కోసం పోరాటం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రాజెక్టులకు, టీఆర్ఎస్ ప్రాజెక్టులకు తేడా ఎంత ఉందో చూడాలని పొన్నల లక్ష్మయ్య పేర్కొన్నారు. తన ప్రాణం ప్రాణహితలోనే ఉందని అన్నారు. తుమ్మడిహట్టి వద్ద డిజైన్ చేస్తే దానినిమార్చి ఇష్టం వచ్చినట్లుగా కాళేశ్వరం కట్టారని అన్నారు.

## ఘనముగా అమావాస్య గాయత్రీ హెూమం

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** గురువారం స్థానిక గుట్ట రాజ రాజేశ్వర



ఆలయ సమీపాన గల గాయత్రి జ్ఞాన మందిరంలో అమావాస్య గాయత్రి యజ్ఞం నిర్వహించడం జరిగింది. యజ్ఞ నిర్వాహకులు కాసం అశోక గుప్త, ప్రధాన యాజకులు గా కనపర్తి నాగభూషణం దంపతులు, కటకం అమరనాథ్ దంపతులతో సహ దాదాపు 25మంది పరిజనులు పాల్గొని హెూమాన్ని నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవేల్లి లక్ష్మినారాయణ, లక్ష్మి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ రాజాకు ఆత్మీయ సన్మానం

**పాలకుర్తి జూలై 28 (ప్రజామంటలు):** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన పాలకుర్తికి చెందిన మామిండ్ల రమేష్ రాజాకు



బహుజన ఉద్యమకారులు ఆత్మీయ సన్మానం చేశారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాల ఆవరణలో బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య, ద్రావిడ బహుజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరిపల్లి ఆనంద్, బహుజన కులాల ఐక్యవేదిక, ఉద్యమకారులు గ్యార సాగర్, మోత్కుపల్లి విజయ్, తదితరులు రమేష్ రాజాకు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు రజిత, గ్యార కుమారస్వామి, సారయ్య తదితరులు ఉన్నారు.



మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపుర్ నియోజక వర్గం శాసన సభ్యులు తాటికొండ రాజయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర స్థాయి ఉత్తమ రైతు అవార్డు గ్రహీత గుగ్గిల్ల నాగరాజు, వర్ఫ్బ కమిటీ చైర్మన్ బొల్లంపల్లీ నాగేందర్, యువసేన అధ్యకులు శ్రీకాంత్.

## వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**హన్మకొండ జూలై 28 (ప్రజామంటలు):** చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నేడు ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా హన్మకొండ పట్టణంలో జరిగిన అవగాహన సదస్సులో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.... కాలేయానికి సంబంధించిన వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.


## రామకృష్ణ సేవా సమితి ఆద్వర్యంలో వరద బాధితుల కోసం వస్తువుల సేకరణ

**హన్మకొండ జూలై 28 (ప్రజామంటలు):** కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని రామకృష్ణ సేవా సమితి వరద బాధితుల కోసం వస్తు సామగ్రి సేకరణ చేపట్టారు. సాయం చేయాల్సిన దాతలు 99498 82810 నెంబర్లో సంప్రదించాలని సమితి ప్రధాన కార్యదర్శి మూల తిరుపతి రెడ్డి సూచించారు. బుధవారం పలువురు హన్మకొండ జిల్లా వాసులు వరద బాధితుల కోసం వస్తువులు బియ్యం, చీరలు, పలురకాల దుస్తులు అందజేసినట్లు తెలిపారు. మంచి మనసున్న ప్రతీ ఒక్కరూ ఉపయోగం లేని వస్తువులను వరద సహాయంగా అందించాలని కోరారు.

## అర్హులకు దళిత బందును మంజూరు చేయాలి

### ఎంపీడీవో కు దరఖాస్తు

**చిగురుమామడి జూలై 28 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బందు పథకం కూ అర్హులను గుర్తించి మంజూరు చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామ దళితులు చిగురుమామిడి ఎంపీడీవోకు దరఖాస్తులు అందజేశారు. రామంచ గ్రామానికి చెందిన దాదాపు 30 మంది దళితులు ఎంపీడీవో కు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొబ్బల బిక్షపతి, కాత మల్లయ్య, కాత తిరుపతి, పైసా వీరయ్య, దొబ్బల లచ్చయ్య, దొబ్బల కొమురయ్య,ఉప్పులేటి లచ్చయ్య, మంద మైసయ్య, బొమ్మగాల మల్లవ్వ, కొంకటి లక్ష్మి, కొంకటి మల్లవ్వ, పైస జయవ్వ, సిద్దెంకి దుర్గవ్వ, మంద ముతవ్వ, సిద్దెంకి ఐలవ్వ, తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని చౌరస్తా ఆవరణలో ఎస్.సి రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ జులై 3న బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఎం.ఆర్.పి.ఎస్ కార్యకర్తలపై చేసిన దాడిని ఖండిస్తూ, ఈ వర్షా కాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్.సి వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎం.ఎస్. పి జనగామ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య అధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్ష 8వ రోజుకు చేరుకోగా గురువారం దీక్షకు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి మద్దతుగా నిలిచిన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ అంశం సంవత్సరాలుగా నలుగుతుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017 లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిన ఇప్పటికి ఆమోదించిక పోవడం వల్ల మాదిగ కులస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. షెడ్యూల్ కులాల కోటాలో ఉద్యోగ అవకాశాలు మాల కులస్థులకే ఎక్కువగా అవకాశం లభిస్తున్నాయని, సమ న్యాయం కోసం షెడ్యూల్ కులాల కోటాను దామాషా ప్రకారం వర్తీకరించాలని మాదిగ కులస్తులు డిమాండ్ చేస్తున్నారన్నారు.జనాభా ప్రకారం మాలలకన్న మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ అవకాశాలో మాదిగలు చాల తక్కువ స్థాయిలో ఉన్నారని జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ తెలిపిందని గుర్తు చేశారు. రాజకీయ రంగంలో కూడా ఈ తేడా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ కూలలను ఎబిసిడి గ్రూప్ లు గా విభజించి, ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్ కోటాను పెంచాలని డిమాండ్లతో ఎం.ఆర్.పి.ఎస్.మంద కృష్ణ ముందుకొచ్చారని అన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి జనాభా దాదాపు ఒక కోటీ ముప్పై ఎనిమిది లక్షల మంది. వీరిలో మాదిగలు దాదాపు 67 లక్షలు కాగా, మాలలు 58 లక్షల మంది... మాదిగ జనాభా దాదాపు 11 లక్షలు ఎక్కువ అని అన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుంటే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జెడ్పీటీసీ దీపిక రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ - సిద్దిలింగం, తరిగొప్పుల ఎంపిపి అనిత, స్టేషన్ ఘణపూర్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, దిశ కమిటీ సభ్యులు భాగ్య లక్ష్మి, రమేష్ నాయక్, జనగామ యంపిటిసిల ఫోరం అధ్యక్షులు బండ వేంకటెశం, టిఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం, స్టేషన్ ఘణపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్



రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీను, రంజిత్, రాజు, ఎం ఎస్. పి. జనగామ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య, టౌన్ ఇన్చార్జ్ గువ్వల రవి, ఎం ఆర్ పి ఎస్ జనగామ జిల్లా కో-కన్వీనర్ ఇనుముల అనిల్, జనగామ మండల నాయకులు శ్రావణ్ కుమార్, విహెచ్ పిఎస్ జిల్లా ఇంచార్జీ టి. కుమార్, నాయకులు జోగు కృష్ణా, మండల నాయకులు మంద సాగర్ మాదిగ, నాయకులు సిద్దిరాములు, నాయకులు నర్సగాం, కృష్ణ, . రాజు, నగేష్ మరియు ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఆర్ కేఎస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

**రఘునాథపల్లి జూలై 28 (ప్రజామంటలు):** ఆగస్టు 5న బిఎన్ఆర్ కేఎస్ ఆవిర్భావ దినోత్సవం జనగామ జిల్లా లోని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకోవాలని కార్మికులకు బిఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల కొమురయ్య కోరారు. బిఎన్ఆర్ కేఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం వెల్ది, కంచనపల్లి గ్రామాలకు జనగామ జిల్లా అధ్యక్షులు రాసమల్ల కొమురయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుల ఏలియా, జిల్లా ప్రచార కార్యదర్శి బొమ్మెర యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్, కాంచనపల్లి గ్రామ అధ్యక్షులు కొంగరి ఎల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి వెలిశాల ఎల్లయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు గొంగల రామచంద్రన్, పల్లె రాములు, నాతకాని యాదగిరి, పోల ఉప్పలయ్య, గొంగల కొమరయ్య, గొంగళ్ళ రవి, మండల కోశాధికారి కడారి శ్రీనివాస్, నూతన కమిటీ అధ్యక్షులు వాయినాల రాములు, గ్రామ ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి సహదేవ్, గౌరవ అధ్యక్షులు గుండా ఎల్లయ్య, ఇమ్మడిశెట్టి సంపత్, కందుల సంపత్, ఇమ్మడిశెట్టి కరుణాకర్, ఆకుల కొండయ్య, అన్నపురెడ్డి రజనీకాంత్, ఇమ్మడిశెట్టి



ఆంజనేయులు, చిమలపాటి లక్ష్మయ్య, మాజీ మండల అధ్యక్షులు కందుల గణేష్, గొంగల రవి, కొంగరి రాజు, అదేవిధంగా వెల్ది గ్రామ అధ్యక్షుడు తాడూరి సిద్ధిరాములు, మరికుక్కల రాజు, కొయ్యడ యాదగిరి, నక్కల ఉపేందర్, సంకే యాదగిరి, ఎడ్ల దశరథ్, నీలం ఉప్పలయ్య, సంకే నరసయ్య, కాసర్ల మల్లయ్య, రాగుల కుమార్, ఎడ్ల యాదగిరి, రాసమల్ల యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధికి సర్కార్ పెద్దపీట

**రఘునాథపల్లి జూలై 28 (ప్రజామంటలు):** మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం కేసీఆర్ పెద్దపీడవేశారని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నామని మాజీ డిప్యూటీ సీఎం. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం రఘునాథ్ పల్లి మండలం శివాజీ నగర్ లో పది లక్షల సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదలను ఆదుకోవడం లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగుతుందని అన్నారు రాష్ట్రంలో నిరుపేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం దేశం ధర్మం పేరుతో నిత్యవసరాలు పెట్రోల్ డీజిల్ పాల ధరలను పెంచుతూ సామాన్య ప్రజల ఉసురుపోసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమురయ్య, ఎంపీటీసీ సభ్యురాలు బొ ల్లపల్లి సరోజన వెంకటస్వామి, జడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ, తెరాస మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, మూసి పట్ల విజయ్, తెరాస నియోజవర్గ మహిళ ఇన్చార్జి మట్లపల్లి సునీత రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి



తిప్పారపు రమ్య బాబురావు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో చారు మజుందార్ 50వ వర్ధంతి

**పాలకుర్తి జూలై 28 (ప్రజామంటలు):** నక్సల్బరీ విప్లవ స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా పిలుపునిచ్చారు. గురువారం జరిగిన జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) వ్యవస్థాపక జాతీయ కార్యదర్శి చారుమజుందార్ 50 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మజుందార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రమేష్ రాజా పాల్గొని మాట్లాడుతూ.... చారు మజుందార్ భారతదేశ విప్లవోద్యమ సూర్యుడు అని, విప్లవోద్యమానికి మార్గనిర్దేశనం చేసిన మహనీయుడని కొనియాడారు. పాలకవర్గాలు ప్రజల పై తీవ్రమైన అణిచివేతను కొనసాగిస్తున్నాయని, రాజ్యాంగాన్ని పౌర హక్కులపై దాడి చేసి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ప్రజల హక్కులను కాపాడడం కోసం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులపై ప్రశ్నించే గొంతుకలపై క్రూరమైన నల్ల చట్టాలను ప్రయోగిస్తున్నారని తెలిపారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరిగిపోతుందని, ఫాసిస్టు వ్యతిరేక ప్రతిఘటన పోరాటంలో మజుందార్ విప్లవ స్ఫూర్తిని చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేంధర్, జిల్లా నాయకులు జీడి సోమయ్య, దుస్సా శివప్రసాద్, గ్యార కుమారస్వామి, తూర్పాటి సారయ్య, తదితరులు ఉన్నారు.

### లిబరేషన్ జిల్లా కార్యదర్శిగా వ వాన్యపు బుజేందర్ ఎన్నిక

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శిగా పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు బుజేందర్ ఎన్నికయ్యారని రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. సీనియర్ నాయకుడు జీడి సోమయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ





సమావేశంలో నూతన కార్యదర్శి ఎన్నిక జరిగింది. గతంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన రమేష్ రాజా రాష్ట్ర కార్యదర్శి కావడంతో జిల్లా సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న బుజేందర్ ను నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోండి

**హన్మకొండ జూలై 28 (ప్రజామంటలు):** ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధనకు గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డా. రాజారెడ్డి తెలిపారు. ఇంగ్లీష్ 4, బిజినెస్ అనలిస్ట్- 1, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్- 2, మైక్రోబయాలజీ-1, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్- 4, డేటా సైన్స్- 1, స్టాటిస్టిక్స్- 1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28 సా. 5:00 లోపు ఇంటర్వ్యూకి రావాలన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో వృక్ష మిత్ర అభియాన్

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** దేశవ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలి అనే సంకల్పంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఇచ్చిన పిలుపు మేరకు



స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ పట్టణ అధ్యక్షుడు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వడ్లకొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కల నాటారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఏబీవీపీ నాయకులు చింతకింది సంతోష్ మాట్లాడుతూ.... 'వృక్షో రక్షతి రక్షితః' అనగా చెట్టును మనం కాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతుంది అని అర్థం అని అన్నారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ ఉష్ణోగ్రతలు తగ్గి ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటూ పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది అన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరు మొక్కలను నాటి పెంచి రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హృతిక్, కార్తిక్, నితిన్, ఉమేష్ నరేష్, రాము పాల్గొన్నారు.



భారత రాష్ట్రపతి, ఆదివాసి మహిళ ద్రౌపది ముర్మ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని ఖండిస్తూ బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్లో సోనియాగాంధీ దిష్టిబొమ్మ దహనం



విఆర్ఎ ల సమ్మెకు సంఘీభావం తెలిపిన కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శులు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్ లు పాల్గొన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి రంగు సంపత్, మంద వెంకన్న, గొడిషెల రమేష్



కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కరీంనగర్, కొత్తపల్లి మండలాలకు చెందిన 222 మంది లబ్ధిదారులకు 2.22 కోట్ల రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు,

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత చేయాలని దీక్షలు

**లింగాలఘనపురం జూలై 28 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత సాధన



కోసం వర్షకాలం పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ ఎం.ఆర్.పి.ఎస్. చేపట్టిన నిరసన దీక్షలు జనగామ జిల్లా లింగాలఘనపురంలో గురువారంతో 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షను ఎం.ఎస్.పి. మండల నాయకులు గండి సురేష్ మాదిగ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్.పి. (స్టే) ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సందేన రవిందర్ మాదిగ, మండల నాయకులు ప్యాట ముత్తయ్య మాదిగ, ప్యాట నరేశ్ మాదిగ, రాగల్ల ఎల్లేషం మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ మండల నాయకులు కొత్త సందీప్, ప్యాట నరేష్, నేతలు మంతెన కిష్టయ్య, గట్టగల్ల విష్ణు మాదిగ, నర్సయ్య మాదిగ, నల్ల మైసయ్య మాదిగ, రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం

**తరిగొప్పుల జులై 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం మండల కేంద్రంలో శివాలయం ప్రాంగణంలో మండల



అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ తొండం నాగరాజు హాజరైనారు ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని పూర్తిస్థాయిలో పటిష్ట పరచాలని కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కిసాన్మోర్చా ఉపాధ్యక్షుడు రామ్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అర్జుల అంజి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా అమ్మకాలు చేసిన వారి బైండ్ ఓవర్

**తరిగొప్పుల జులై 28 (ప్రజామంటలు):** మండల పరిధిలో నిషేధించిన గుట్కాలు



అమ్మిన వారిపై గతంలో కేసులు నమోదు చేసి భవిష్యత్తులో మరల నిషేధిత గుట్కాలు అంబర్ ప్యాకెట్లు అమ్మకుండా వారిని ఎమ్మార్వో అరుణ ముందు ఎస్.ఐ. డి నరేష్ యాదవ్ బైండ్ ఓవర్ చేసినారు. బైండ్ ఓవర్ అయిన నలుగురి వివరాలు: దిడీగం శ్రీనివాస్ గ్రామమం తరిగొప్పుల, బండ రాజు గ్రామం అబ్దుల్ నగరం, తమ్మ ప్రవీణ్ గ్రామం మరియాపురం, సంపత్ కుమార్ గ్రామమం నర్సాపూర్.

## గొల్లపల్లి మండలంలో పర్యటించిన మంత్రి ఈశ్వర్

### సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మంత్రి

**గొల్లపల్లి జులై 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో దళిత బంధు పథకం ద్వారా మంజూరైన సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు. అనంతరం తిరుమలాపురం గ్రామానికి చెందిన రేగొండ



జగన్నాథం ఇల్లు గత వేసవి కాలంలో షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయి ఆస్తి నష్టం వాటిల్లగా ఈ విషయం మంత్రి దృష్టికి రావడంతో మంత్రి స్పందించి ప్రభుత్వం ద్వారా 95,100 రూపాయలు చెక్కును మంజూరు చేయించి వాటిని గురువారం పర్యటనలో అందజేశారు. అలాగే బొంకూరు గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వరి నాట్ల సంబరాల కార్యక్రమంలో భాగంగా నాగలితో పొలం దున్ని, మహిళా రైతులతో కలిసి నాట్లు వేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి ఈశ్వర్. అలాగే మంత్రి మహిళా రైతులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక మండల, గ్రామ, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం జూలై 28 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని



యామపూర్ , వేములకుర్తి, బర్తిపూర్, మూల రాంపూర్, ఎర్దండి, ఇబ్రహీంపట్నం, గోదూర్ గ్రామాలలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ జరిగినది. మొత్తం చెక్కులు 12 మొత్తం అమౌంట్ 12,01,392. ఎంపీపీ జజలా భీమేశ్వరి, తహశీల్దార్ మాహేశ్వర్, ఎంపీడీవో ప్రభు, ఎంపీఓ కృపాకర్, కో ఆప్షన్ మెంబర్ చిన్న రెడ్డి, ఆర్ఐ భూమేశ్, జజలా జగన్, జెడి సుమన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### ఏ.సి. రెడ్డి స్ఫూర్తి తో

# ప్రజల హక్కులు ఉద్యమాలతోనే సాధ్యం

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** దోపిడీ, అణిచివేతకు వ్యతిరేఖంగా తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం పీడిత ప్రజల పక్షాన జరిపిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని, జనగామ గడ్డపై సాయుధ పోరుకు ముందుండి నడిపించిన ప్రజానేత, ఉద్యమ సూర్యుడు, త్యాగశీలి, అమరజీవి ఏ.సి. రెడ్డి నర్సింహ్మారెడ్డి అని వారి 31వ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గురువారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేందంలోని నెహ్రూపార్క్ వద్దగల కామాక్షి పంక్షన్ హాల్ లో ఎ.సి.రెడ్డి నర్సింహారెడ్డి 31వ వర్ధంతి సభ ఏర్పాటు నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు స్థానిక బస్టాండ్ చౌరస్తా నుండి డప్పు కళాకారుల ప్రదర్శన బృందంతో, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. అనంతరం జరిగిన సభకు ముఖ్య అతిధిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్, పార్టీ సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పీడిత ప్రజల పక్షపాతి, మాజీ ఎమ్మెల్యే అమరజీవి ఏ.సి.రెడ్డి నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఏ.సి. రెడ్డి నర్సింహ్మారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యేక్షంగా పాల్గొని నైజాం సర్కారుకు, దొరలకు ఎదురొడ్డి పోరాటం చేసిన మహోన్నత వ్యక్తని తెలిపారు. రైతాంగ సాయుధ పోరాట సమయంలో రజాకార్లు జరిపిన దాడిలో ఏ.సి.రెడ్డి కుడి కాలు తొడలో బుల్లెట్ దిగినప్పటికీ నైజాం సైన్యాలకు ఎదురొడ్డి పోరాటం చేసిన ఉద్యమ సూర్యుడని అన్నారు. సాయుధ పోరాటం సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల భూములు పంచబడ్డాయని, 4వేల మంది అమరులైనారని తెలిపారు. సాయుధ పోరాటం ఫలితంగా ప్రభుత్వం భూసంస్కరణల చట్టం తేవడం జరిగిందని, అంతేకాదు దున్నేవానికి భూమి అనే నినాదం ఆచరణలోకి వచ్చిందన్నారు. ఏ.సి.రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంగా స్వంత ఆస్తులుగాని, భూములు సంపాదించుకోలేదన్నారు. అలాగే పెళ్లి చేసుకుంటే పార్టీకి, ఉద్యమాలకు ఆటంకమని భావించి పెళ్లి చేసుకోకుండా బ్రతికిన నిస్వార్ధ, నిరాడంబర వ్యక్తని తెలిపారు. ఏ.సి.రెడ్డి మరణించే నాటికి వారి ఒంటిపై డ్రెస్సుతోపాటు అధనంగా మరొక డ్రెస్సు మాత్రమే కల్గిన త్యాగశీలి అన్నారు. ఏ.సి.రెడ్డి మరణించి 31సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా మనమధ్యే ఉన్నట్లుఉందని తెలిపారు. ఏ.సి.రెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఈ మహనీయుని స్ఫూర్తితో రాష్ట్రంలో, జిల్లాలలో ప్రజా పోరాటాలు, ఉద్యమాలపై పార్టీ నిలిచినప్పుడే ఏ.సి.రెడ్డికి ఘనమైన నివాళులు అర్పించినట్టవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ



కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ రంగం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల వేణు, ప్రముఖ న్యాయవాది, సాదిక ఫౌండర్ ఎం.డి. సాధిక్ అలీ, శ్రీశ్రీ కళావేదిక అనిశెట్టి ప్రభాకర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, రాపర్తి సోమన్న, గొల్లపల్లి బాపురెడ్డి, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, పొదల నాగరాజు, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్, భూక్యా చందునాయక్, మునిగేల రమేష్, కొడెపాక యాకయ్య, ఎన్నకుస కుమార్, ఎం.డి. అజారోద్దిన్, షబానా, సుంచు విజేందర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు బిట్ల గణేష్, బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణ లింగం, పందిళ్ల కల్యాణి, మంగ బీరయ్య, పల్లెర్ల లలిత, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కర్ణాకర్, డివైఎఫ్ఐ నాయకులు దూసరి నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు దడిగే సందీప్, ధర్మబిక్షం, పార్టీ సీనియర్ నాయకులు గురజాల లక్ష్మినర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## గౌరవెల్లి భూ నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ముంపు గ్రామాల యువతకి న్యాయం చేయండి
- గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయ్యేది ఎప్పుడు?
- సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి

**హుస్నాబాద్ జూలై 28 (ప్రజామంటలు):** గౌరవెల్లి ప్రాజెక్ట్ భూనిర్వసితుల న్యాయం కోసం పోరాడి అక్రమంగా కేసులలో వేసి 40 రోజులు జైల్లో ఉండి బెయిల్ మంజూరై, గురువారం హుస్నాబాద్ లోని కోర్ట్ కి హాజరైనా శంకర్ రెడ్డి , తిరుపతి రెడ్డి, సుక్రు, రాగి శ్రీనివాస్ ను సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి కలిసి జరిగిన పరిణామాలపై చర్చించి మాట్లాడారు. యువకులపై కేసులని వెంటనే ఎత్తివేయాలని, తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయమంటే అక్రమ కేసులు పెట్టి దాదాపు 40 రోజులుగా భూ నిర్వాసితులను జైల్లో పెట్టించిన స్థానిక ఎమ్మెల్యే భూ నిర్వాసితులను పోలీసుల చేత అణిచివేసే కుట్రను చేస్తున్నారని అన్నారు, ఇకనైనా గౌరవెల్లి భూ నిర్వాసితులు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఓటర్లు అనే విషయాన్ని ఎమ్మెల్యే మరోసారి గుర్తు చేసుకోవాలని ముంపు బాధితులకి తక్షణమే న్యాయం చేయాలని,లేని యెడల ముంపు భాదితుల పక్షాన పోరాటం ఉదృతం చేస్తాం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్లే గౌరెల్లి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు నేటి వరకు పూర్తి కాకపోవడం సిగ్గుచేటన్నారు గౌరవెల్లి ప్రాజెక్ట్ కంటే ముందు ప్రతిపాదన లేని అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ఎలా పూర్తయ్యాయని ఎద్దేవా చేశారు ఇక్కడి నాయకత్వ లోపం వల్లే ఎమ్మెల్యే అసమర్ధత వల్ల ఇక్కడ ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఈ మెట్ట ప్రాంత ప్రజలు ఏనాడు సుఖసంతోషాలకు నోచుకోలేదు అన్నారు. ఇది ముఖ్యమంత్రికి కనబడటం లేదా




ఎన్నికల్లో ఎందుకు హామీలిచ్చారు ఇప్పుడు ఎందుకు మొహం చాటేస్తున్నారు ఇకనైనా నిర్వాసితుల బాధలను గుర్తెరిగి వారిపై కేసులను కొట్టి వేసి వెంటనే పరిహారం చెల్లించి న్యాయం చేయాలని హెచ్చరించారు. అనంతరం శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుక్రు, రాగి శ్రీనివాస్ యాదవ్ ని వారి పోరాట స్ఫూర్తిని అభినందిస్తూ,ఈ స్ఫూర్తి తో గౌరవెల్లి ప్రాజెక్ట్ ముంపు భాదితులకి న్యాయం జరిగే వరకు పోరాడాలని వారిని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు ఏగురి రవీందర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, పవన్, కవ్వ శ్రవణ్ రెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారత్ సురక్షా సమితి నాయకులు మాట్లాడుతూ గౌరవ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము ను పార్లమెంట్ లో కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత అధీర్ రంజన్ చేసిన వ్యాఖ్యలు తప్పు పట్టారు. ఆది నుండి ఆదివాసీలను చిన్న చూపు చూసే కాంగ్రెస్ గిరిజన మహిళ దేశానికి రాష్ట్రపతి కావడాన్ని సహించలేకపోతుంది. అధీర్ రంజన్ వ్యాఖ్యలను ఖండిస్తూ అతనని పార్లమెంట్ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లీ కాశీనాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ నగేష్, కుంటాల కిషన్, వేముల దేవరాజం, కొత్తాకొండ బాలయ్య, ఎండీ కుర్షిద్ భాయ్, తుణికి అంజన్న, గాదాసు భూమయ్య, వేముల పోచామల్లు, గంద్ర ప్రవీణ్ రావు, సిరిపురం గంగారాం, సిరిపురం రాజలింగం, శీలం గంగారాం, వనమాల సత్యనారాయణ,



నరేందుల శ్రీనివాస్, రాపర్తి రవి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బోగ దేవయ్య, మ్యాన సుధాకర్ పాల్గొన్నారు.

## హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ఆర్థిక సహాయం, నోట్ పుస్తకాలు అందజేత

**మొయినాబాద్ జూలై 28 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మొయినాబాద్ మండల పరిధిలో బాకారం ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే పేద విద్యార్థులు దాతల సహకారంతో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మూడే రవినాయక్ తెలిపారు. బాకారం ప్రభుత్వ పాఠశాలకు గత సంవత్సరాల పదవ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి లను అందిచారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుళ్ళయి నాయక్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు శివయ్య, జగదీష్, పరమేశ్, నరసింహం, భగీరథ లు పాల్గొన్నారు.






**ఇద్దరు విద్యార్థినీలకు ఆర్థిక సహాయం**

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లో దాతల సహకారంతో రాజేశ్వరికి 7,500, సౌమ్యకి 7,500, ఇద్దరు విద్యార్థినీలకు కలిపి దాత ఎస్. శ్రీనివాస్ చేతుల మీదుగా చెక్కు రూపంలో అందించినట్లు ట్రస్ట్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మూడే రవినాయక్ తెలిపారు. దాత శ్రీనివాస్ మాట్లాడుతూ.... డిగ్రీ పూర్తయిన తర్వాత పి.జి. పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తామని అన్నారు. మీరు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవలిన్నారు.రవి నాయక్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన ఎడిఇ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఇద్దరమ్మాయిల కుటుంబ ఆర్థిక పరిస్థితి సరి లేనందున 2018 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం చదువుకు సంబంధించిన విద్యా సామాగ్రి పాటు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ నుంచి అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కుళ్ళయి నాయక్, లింగారావు, పెద్ది రాజు, మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

### స్వధర్మ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరదలకు దెబ్బతిన్న

## 50 కుటుంబాలకు సరుకుల పంపిణీ

**ధర్మపురి జూలై 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురిలో గోదావరి వరదలకు దెబ్బతిన్న 50 కుటుంబాలకు స్వధర్మ సేవా ఫౌండేషన్



ఆధ్వర్యంలో బాధితులకు 2 నెలలు సరిపడా నిత్యావసర సరుకులు మరియు ఒక బ్లాంకెట్ ఒక దుప్పటి పంపిణీ, మరియు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల కోసం ఒక సంవత్సరానికి సరిపడా నోట్ బుక్స్ ను సభ్యులు పంపిణీ చేసారు.

## బస్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు, బస్టాండ్ ఆవరణలో విద్యార్థుల మానవహారం

**తరిగొప్పుల జూలై 28 (ప్రజామంటలు):** అంకుషాపురం (బంజారుపల్లి) గ్రామ నుండి బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు మండల



కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మానవహారంగా తమ నిరసన తెలిపారు. చదువుకునేందుకు హై స్కూల్ కు వస్తూ ఉంటామని సమయానికి బస్సులు లేక ఐదు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తుందని వర్షంలో నడుచుకుంటూ రావడం వల్ల జ్వరాలు వస్తున్నాయని మరియు సమయానికి పాఠశాలకు చేరలేకపోతున్నామని తెలిపారు. బస్సులు సమయానికి అందుబాటులో ఉండే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని విద్యార్థులు కోరారు.



జనగామ జిల్లా రఘునాథ్ పల్లిలో గత 4 రోజుల నుండి నిరాహార దీక్షలో ఉన్న వీఆర్ఏలకు సంఘీభావం తెలిపిన ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్. పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, సర్పంచ్ ముప్పడి శ్రీధర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, బిక్కు నాయక్, పేర్ని రవి కురుమ.

## విఆర్ఎకు బి.ఎస్.పి. సంఘీభావం

**స్టేషన్ ఘనపూర్ జూలై 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో వీఆర్ఏ లు చేస్తున్న దీక్షకు




బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి వెంకటస్వామి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మధ్యాహ్న భోజన సమయంలో గడక, అంబలి అందించారు. విఆర్ఏ లకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. విఆర్ఏ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ ల సంఘం మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏలిషాల రాము పాల్గొన్నారు.

## అన్ని గ్రామ దేవతలకు గంగాదేవి నీళ్లతో జలాభిషేకం

**మల్లాపూర్ జులై 28 (ప్రజామంటలు):** కుస్తాపూర్ గ్రామంలో గత కొన్నేళ్లుగా ఉన్న ఆచారంలో భాగంగా శ్రావణమాసం అమావాస్య రోజున



గ్రామానికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న మొగిలిపేట గ్రామంలోని గోదావరి గంగాదేవి నీళ్ళను ఇంటింటికి ఒకరు వెళ్లి తీసుకొనివచ్చి కుస్తపూర్ లోని ఉన్న అన్ని గ్రామ దేవతలకు గంగాదేవి నీళ్లతో జలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.... ఈ సంవత్సరం రైతులకు మరియు అలాగే ఊర్లో ఉన్న ప్రజలకి అంతా మంచి జరగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మిమహిపాల్, గ్రామ కమిటీ,ప్రజలు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మల్లాపూర్ జులై 28 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్, హుస్సేన్ నగర్, రాఘవపేట్, సిరిపూర్, కుస్థాపూర్, మొగిలిపేట్, ఓబులపూర్, కొత్త ధాంరాజ్ పల్లి,పాత్త ధాంరాజ్ పల్లి గ్రామాలకు చెందిన 13 మంది



లబ్ధిదారులకు వారి ఇంటికి వెళ్లి కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అందజేసారు.

## మృతి చెందిన రెండు కుటుంబాలకు బియ్యం అందజేత

**లింగాలఘనపురం జూలై 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో బాలగోని సోమక్క,



ముప్పిడి రాకేష్ లు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రెండు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డు సభ్యులు ఆకుల కరుణ, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మైల్ల సాయిలు, ఆకుల సత్తయ్య, గోగు కొమురయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, మరాఠి సామి, తోకల అనిల్, భీమగోని మల్లయ్య, నకిర్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

**నర్మెట్ట జులై 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత అదిర్ రంజన్ చౌదరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నర్మెట్ట



ప్రధాన కూడలి లో సోనియా గాంధి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఒక రాష్ట్రపతిని... రాష్ట్రపత్ని అని అనడం సిగ్గుచేటు అని అన్నారు. గిరిజన మహిళ రాష్ట్రపతి పీఠం ఎక్కడాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. రాష్ట్రపతి పై అనుచిత వాక్యాలు చేయడం అంటే దేశ ప్రజలందరినీ అవమానపరచడమే అని తెలిపారు. అదిర్ అంజన్ చౌదరి రాష్ట్రపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు చిర్ర తిరుపతిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు నాగభూషణం శర్మ, తోకల శేఖర్, మండల కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రంజిత్, నర్సయ్య, ఉమకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అత్యవసర సమయంలో రక్తం దానం చేసిన కనపర్తి శ్రీనివాస్ చారి ని గ్రామపంచాయితీ కార్యాలయంలో సన్మానించిన కొడిమ్యాల సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి. పాల్గొన్న గ్రామపంచాయతీ ఈవో మహేష్, గ్రామస్తులు ఎల్లం పరమేష్, సామల శేఖర్ తదితరులు

## ఆర్థిక సహాయం అందించిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**కొడిమ్యాల జూలై 28 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన నరలా జలెందర్ (35) సంవత్సరాలు జెఎన్టియు నాచుపల్లి కళాశాలలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. అతడు గత నాలుగు నెలల క్రితం బ్రెయిన్ డెడ్ అయి తన అవయవాలను దానం చేయడం జరిగింది. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందడం, ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో జెఎన్టీయూ కళాశాల విద్యార్థులు 50,000



రూపాయలను మరియు డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామస్థులు 12,500 రూపాయలను నరలా జలెందర్ భార్య కు అందించడం జరిగింది. జెఎన్టియు ఇంజనీరింగ్ విద్యార్థులను కొడిమ్యాల మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు ఎండి అక్బర్, శ్రీరాముల అనిల్, అనుముల శేఖర్, దయ్య శారద-కరుణాకర్ విద్యార్థులు సాయికృష్ణ, సూర్య, మోక్షిత్, రామకృష్ణ, నాయకులు దినేష్ రావు, బోలుమల్ల గంగరాజం, భాస్కర్, నరలా రవి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ములుకనూరు మహిళా సహకార డెయిరీ వార్షిక మహాసభ









### 137 కోట్ల టర్నోవర్ తో వ్యాపార లావాదేవీలు

**భీమదేవరపల్లి జూలై 28 (ప్రజామంటలు):** క్షీర విప్లవానికి నాంది పలికిన ములుకనూర్ మహిళా సహకార డేయిరీ 20 ఏళ్ల క్రితం పాడి పరిశ్రమాభివృద్ధికి బీజం వేసింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో 68 సంఘాలతో ప్రారంభమై నేడు 195 సభ్య సంఘాలతో నడుస్తోంది. ప్రస్తుతం 23, 484 సభ్యులను కలిగి ఉంది.ఇప్పటి వరకు 1 కోటి 62 లక్షల లీటర్ల పాలను సేకరించారు. సగటున రోజుకు 44,420 లీటర్ల పాలను సేకరిస్తున్నారు. ప్రస్తుతం 4 జిల్లాలు వరంగల్, కరీంనగర్, సిద్ధిపేట, జనగామ జిల్లాల నుండి పాలను సేకరిస్తున్నారు. సగటున రోజుకు 70,000 లీటర్ల పాల అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం 105 సంఘాల స్వంత భవనాలలో పాల సేకరణ జరుపుతున్నారు. ఉత్తర తెలంగాణలోని 13 జిల్లాలో పాల అమ్మకాలు జరుగుతున్నాయి. సంఘ వ్యాపారం (టర్నోవర్) 2002-23 సం.లో 13 కోట్లు ఉండగా ప్రస్తుతం 137 కోట్లతో కార్యకలాపాలు సాగిస్తున్నారు. మహిళా సహకార సంస్థ కావడంతో మహిళా రైతులకు లాభాల్లో వాటాలు పంచడం సహకార సంస్థల లక్ష్యంగా కొనసాగుతుంది. గ్రామీణ మహిళలు ఆత్మ గౌరవంతో, ఇంటి నుంచే ప్రతి నెలా రూ. వేలల్లో ఆదాయాన్ని ఆర్జించే మార్గం చూపడం ద్వారా సాధికారత దిశగా స్వకృషి మహిళా డేయిరీ కృషి చేస్తోంది. ప్రస్తుతం డేయిరీ అధ్యక్షురాలుగా గుర్రాల విజయారెడ్డి, మర్పాటి భాస్కర్ రెడ్డి జనరల్ మేనేజర్ గా కొనసాగుతున్నారు.

# టీఆరెస్ కు ఓటు వేస్తేనే దళిత బంధా?

### మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** కేసీఆర్ కు ఓట్లు వేసిన వారికే దళితుబంధు ఇస్తామని అని మాట్లాడిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలను మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రకటించి దళితులను మరోసారి మోసం చేస్తున్నారు. రాష్ట్ర బడ్జెట్ నుండి విడుదలవుతున్న సంక్షేమ పథకాలకు డబ్బు తెలంగాణ ప్రజలందరి సొమ్ము ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులే. ముత్తిరెడ్డి ఇంటి నుండి ఇస్తున్న డబ్బు కాదు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని, ఉద్యమ సమయంలో ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు దళిత బంధు రూపాన మోసం చేస్తున్నారని అన్నారు. 3 ఎకరాలు అంటే జనగామ నియోజకవర్గంలో 90 లక్షల విలువ, 90 లక్షలకు బదులు 10 లక్షలు ఇస్తామని దళిత బంధు పథకం తేవడం దళితులను మోసం చేయడమే ఆ పది లక్షలు కూడా ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు ఇచ్చారని, టిఆర్ఎస్ కొమ్ముకాస్తున్న కొంతమందికి మాత్రమే, ఒక్కొక్కరి దగ్గర 2 లక్షల కమీషన్ తీసుకుని ఇంతవరకు ఒక్కరికి కూడా దళితబందు ఇవ్వలేదని అన్నారు. గతంలో అంగన్ వాడి టీచర్ల మీటింగ్ లో కూడా టీఆరెస్ కండువా కప్పుకుంటేనే హామీలు నెరవేరుస్తానని మాట్లాడిన తీరు చూస్తే మహిళా ఉద్యోగుల పట్ల ముత్తిరెడ్డి కి ఉన్న గౌరవం ఏంటో అర్థం అవుతుందని విమర్శించారు. స్థానికేతరుడు కాబట్టే ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకుండా తన స్వంత ప్రయోజనాల కోసం ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ముత్తిరెడ్డి తన ఆస్తులను పెంచుకోవడంలో పెట్టిన శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి పై పెట్టడం లేదని, ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. భారీ వర్షాల కారణం గా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం వారిని పరామర్శించే దిక్కు లేదని అన్నారు. నియోజకవర్గం లో ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలు, అరాచకాలు, అనుసరిస్తున్న విధానాలు ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఆశలు పెట్టి మోసం చేయడంలో టిఆర్ఎస్ పార్టీ, జనగామ



ఎమ్మెల్యే ఆరితేరిన గొప్పవాళ్లు ముందుగా ఎంతమంది దగ్గరైతే దళిత బంధు పథకం కొరకు కమిషన్లు తీసుకున్నారో వారికి అందరికీ వెంటనే దళిత బంధు డబ్బులు ఇవ్వాలని, ఈ దళిత బంధు పథకం కింద జనగాం నియోజకవర్గంలో ఒక్క శాతం దళితులకు కూడా ఈ స్కీమ్ లో ఎంపిక చేయలేదు ఏ ముఖంతో దళితులందరిని ఓట్లు వేయాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఈ ఎమ్మెల్యేకు నిజాయితీ ఉంటే రాబోయే ఎన్నికల లోపు ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి లేదా 90 లక్షల రూపాయలు ఇచ్చి మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, తెలంగాణలో దళితులనే కాదు ఏ ఒక్కరిని కూడా నీ పార్టీకి ఓటు వేయమని అడిగే నైతిక హక్కు నీకు లేదని, తెలంగాణ ప్రజలకు అనేక ఆశలు పెట్టి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి మోసం చేసిన మీకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ప్రతాపరెడ్డి హెచ్చరించారు.

# సెల్ ఫోన్ కొనివ్వలేదని బాలుడి బలవన్మరణం

- ఉన్న ఒక్కగానొక కొడుకు ఇంట్లో ఉరేసుకుని మృతి
- కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు

**గొల్లపల్లి జులై 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం గుంజిపడు గ్రామంలో సెల్ఫోన్ కొనివ్వనందుకు బాలుడు ఇంట్లో ఉరేసుకొని బలవన్ మరణానికి పాల్పడిన సంఘటన గురువారం గ్రామంలో తీరని విషాదాన్ని నింపింది ఎస్సై దత్తాద్రి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ ఎల్లంకి పద్మావతి రమేష్ దంపతుల ఒకగానొక కొడుకు నాగేందర్ 9వ తరగతి వరకు చదివి ఇంటివద్దె ఉంటున్నాడు. ఇంటి వద్ద ఉంటూ సెల్ఫోన్ కు బానిస అయ్యాడు నిత్యం సెల్ఫోన్ వాడుతూ అందులో పబ్జి గేమ్స్ ఆడుతూ కాలం గడిపేవాడు. ఈనేపథ్యంలో 10 రోజుల క్రితం నాగేందర్ వాడుతున్న ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ చెడిపోయింది దీంతో కొత్త సెల్ ఫోన్ కొనివ్వమని తల్లిదండ్రులని అడిగాడు. తండ్రి రమేష్ వారం రోజుల తర్వాత కొనిస్తానని కొడుకుతో పేర్కొన్నాడు. సెల్ఫోన్కు బానిస అయిన నాగేందర్ ఫోన్ లేకపోవడంతో తీవ్ర మనోవేదన చెందేవాడు. ఈ క్రమంలో తనకు తల్లిదండ్రులు సెల్ఫోన్ కొనివ్వలేదని మనస్థాపానికి గురై బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన గదిలో ఉరేసుకుంటున్న క్రమం లో శబ్దం వినిపించి తల్లిదండ్రులు లేచి చూడగా ఉరేసుకుంటున్న దృశ్యాన్ని చూసి లబోదిబోమని బోరున విలపించడంతో చుట్టుపక్కల వాళ్ళు వచ్చి గది తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి అపస్మారక స్థితిలో వేలాడుతున్న నాగేందర్ ను కిందికి దించి వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అయితే మార్గమధ్యమంలో పరిస్థితి విషమించి నాగేందర్ మృతి చెందాడు దీంతో ఒక్కగానొక్క కొడుకు పదహారేళ్లకే అసువులు బాయడంతో బాధిత తల్లిదండ్రుల రోదనలు మిన్నం.టాయి తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. పిల్లలు లేరని 16 ఏళ్ల కిందట దత్తత పద్మావతి రమేష్ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు జన్మించి మృతి చెందడంతో తీవ్రమైన వేదన చెందేవారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఇచ్చిన సలహా మేరకు 16 సంవత్సరాల క్రితం నాగేందర్ ను రెండు నెలల పసికందును దత్తత తీసుకొని సాకారు. దత్తపుత్రుని అల్లారు ముద్దుగా పెంచడంతో పాటు అతి గారబం చేయడంతో బాలుడు సెల్ఫోన్ కు బానిస అయినట్లు స్థానికులు తెలిపారు. ఎంతో ఆనందంగా పెంచుకుంటున్న కొడుకు చేతి కంది వచ్చే క్రమంలో బలవన్మరణం చెందడంతో బాధిత తల్లిదండ్రులు విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో తీరని విషాదం అలుముకుంది.

# గుండె ఆగిన క్షణం...

- సీపీఆర్ ప్రాణరక్షణ కవచం..
- గాంధీ మెడికల్ కాలేజీలో అవగాహన సదస్సు

**సికింద్రాబాద్ జులై 28 (ప్రజామంటలు):** అకస్మాత్తుగా గుండె ఆగిన సమయంలో...వెంటనే సీపీఆర్ చేయడం వలన మనిషి






ప్రాణాపాయం నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుందని గాంధీ అనస్తీషియా ప్రొఫెసర్, గాంధీ స్కిల్ ల్యాబ్ నోడల్ అధికారి డాక్టర్ ఎన్. నాగార్జున చక్రవర్తి పేర్కొన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వారోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీలో నిర్వహిస్తున్న సీపీఆర్ అవగాహన సదస్సు గురువారం గాంధీ మెడికల్ కాలేజీలో నిర్వహించారు. మెడికల్ కాలేజీ స్కిల్ ల్యాబ్ లో డీఎంఈ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కె.రమేశ్ రెడ్డి నేతృత్వంలో అనస్తీషియా విభాగం ఆధ్వర్యంలో 250 మంది మెడికల్ స్టూడెంట్స్, మరో 250 మంది నర్సింగ్ స్టూడెంట్స్, పారామెడికల్ టెక్నికల్ సిబ్బందికి సీపీఆర్ పై అవగాహన కల్పించారు. కార్డియక్ అరెస్ట్ కు గురైన వారు చనిపోకుండా సీపీఆర్ చేస్తే ఎలా బతికించాలో మనిషి బొమ్మ ఛాతిపై చేతులతో నొక్కడం చేసి చూపించారు. అనిస్తీషియా హెచ్ఓడీ డా. హెచ్.ఎల్.బీ. రాణి, హైదరాబాద్ ఐ.ఎస్.ఏ సిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ పీవీ.శివ, సెక్రటరీ ప్రొ.ఏ.మురళీధర్ లు సీపీఆర్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. సమయానికి అంబులెన్స్ రాకపోయినప్పటికీ కార్డియక్ అరెస్ట్ అయిన సందర్భంలో మనిషి గుండె భాగంలో సీపీఆర్ చేసి ప్రాణగండం నుంచి తప్పించ వచ్చన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరు సీపీఆర్ పై అవగాహన పెంచుకొని ఓ డాక్టర్ లాగా తోటి వారిని బతికించవచ్చని తెలిపారు. ఆసుపత్రులు దూరంగా ఉన్నప్పటికి, అక్కడికి చేరుకోడానికి సమయం పట్టినప్పటికీ, అంతలోపు సీపీఆర్ చేసి మనిషి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. గాంధీ వైద్యులు డా.మాధవి, డా.ఐశ్వర్య, డా.వినోదినిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్స్ కోసం ప్రోసిడింగ్ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే

**మల్లాపూర్ జూలై 28 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్, ఓబులపూర్, పాత్త ధాంరాజ్ పల్లి, సిరిపూర్, వాల్గొండ



గ్రామాలలో సీసీ రోడ్స్ కోసం రూ. 4.5 లక్షల చొప్పున ప్రోసిడింగ్ కాపీలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్స్ కి రూ. 3 లక్షలు, మహిళ సంఘం భావన నిర్మాణానికి రూ. 2 లక్షల ప్రోసిడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు.

## విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

**జనగామ జూలై 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని



పురస్కరించుకొని గురువారం స్థానిక ఎస్.పి.ఆర్ పాఠశాలలో జనగామ జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి రవీందర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం కనీస బాధ్యతగా భావించాలని, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, హరిత తెలంగాణ అంతిమ లక్ష్యంగా ముందుకు సాగాలని మొక్కలు నాటడం భావి భారత తరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వీరేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్, టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు దడిగా సందీప్ కేయూ జాక్ సుభాష్, అజయ్,హరి ప్రవీణ్ వెంకట్ పాల్గొన్నారు.




వచ్చే నెల ఆగస్ట్ 28, 29, 30 తేదీల్లో హన్మకొండలో జరిగే భారత జాతీయ మహిళా సమాఖ్య పోస్టర్ ఆవిష్కరణ. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సంఘ రాష్ట్ర నాయకురాలు పాతురి సుగుణమ్మ పిలుపునిచ్చారు. పాల్గొన్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్.

## శిక్షణ పూర్తి చేసుకున్న ఆర్ఎంపీ లకు సర్టిఫికెట్ లను అందజేయాలి

**మెట్ పల్లి జులై 28 (ప్రజామంటలు):** శిక్షణ పూర్తి చేసుకున్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్ లను అందజేయాలని రాష్ట్ర సంక్షేమ సంఘం



అధ్యక్షుడు డా. బెజ్జారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట్ గ్రామములో ఆర్ఎంపీ,పిఎంపీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశములో పాల్గొని ఆయన మాట్లాడుతూ.... ఆర్ఎంపీ, పిఎంపీ లకు ఉత్తమ సేవలు అందించే వారికి వంద కోట్ల నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా. జయప్రకాష్ రెడ్డి, ఆర్ఎంపీలు స్వామి, రమణ, దేవేందర్, సంజీవ్, తిరుపతి, సాయి, శ్రీనివాస్, ధనుంజయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** మున్సిపల్ కార్యాలయము రెవెన్యూ మేళా నిర్వహించి దరఖాస్తులు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ.... ప్రతి ఆదివారము, మంగళవారం మరియు గురువారం రెవెన్యూ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి రెవెన్యూ మేళాలో ప్రాపర్టీ టాక్స్ లో సమస్యలకై దరఖాస్తు చేసుకొనవచ్చునని, సకాలములో పరిష్కరించబడునని తెలిపారు. అలాగే ఇంటి పన్నులో వడ్డీ పై 90 శాతం మాఫీ చెయ్యబడునని కావున 90 వడ్డీ శాతం మాఫీని ప్రజలందరూ వినియోగించుకోగలరని తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com